నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
శనివారం | డిసెంబర్ 21. 2024 | www.navatelangana.com

జిల్లా స్థాయి సీఎం కప్ పోటీల్లో విద్యార్థికి ద్వితీయ స్థానం

నవ తెలంగాణ మహబూబ్ నగర్



జిల్లా కేంద్రంలోని స్టేడియంలో ఈ నెల 18న జరిగిన జిల్లా స్థాయి సీఎం కప్ కరాటే పోటీల్లో స్థానిక మున్సిపల్ పరిధిలోని ఎదిర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి పూజిత ప్రతిభ చాటి ద్వితీయ స్థానంలో నిలిచినట్లు హెడ్మాస్టర్ హేమ చంద్రుడు, కరాటే మాస్టర్ సత్య నారాయణ తెలిపారు. ఈ పోటీల్లో విద్యార్థి పూజిత 47 కేజీల కేటగిరిలో జిల్లా స్థాయిలో రజత పతకం అందుకున్నట్లు తెలిపారు.శుక్రవారం పాఠశాలలో విద్యార్థి పూజితను హెడ్మాస్టర్ హేమ చంద్రుడు, ఫిజికల్ డైరెక్టర్ పరశు రాములు,కరాటే మాస్టర్ సత్యనారాయణ, ఇతర ఉపాధ్యాయులు అభినందించి పూలమాలలు, శాలువాతో సత్కరించారు.

అనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్‌ను మున్సిపల్ చైర్ పర్సన్ పరిశీలన

నవతెలంగాణ- జడ్చర్ల



జడ్చర్ల పట్టణంలో వీధి కుక్కల బెడద నుంచి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా కుక్కల జనాభాను నియంత్రించడానికి మున్సిపాలిటీ పరిధి 9వ వార్డులో నిర్మిస్తున్న అనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్‌ను గురువారం మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత,స్థానిక కౌన్సిలర్లతో కలిసి సందర్శించారు.9వ వార్డు జయప్రకాష్ నగర్‌లో 36 లక్షలతో నిర్మిస్తున్న వార్డులో నిర్మిస్తున్న అనిమల్‌బర్త్ సెంటర్ ను అతి త్వరలోనే ప్రారంభమయ్యేట్లు ఏర్పాట్లు చేస్తున్నామని మున్సిపల్ చైర్ పర్సన్ పుష్పలత తెలిపారు.పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు చైతన్యచౌహన్, బుక్క మహేష్,కుమ్మరి రాజు,శశి కిరణ్, నందకిషోర్ గౌడ్,కోట్ల ప్రశాంత్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు నర్సిములు, కృష్ణారెడ్డి,కొండల్ పాల్గొన్నారు.

రాష్ట్ర విద్య వైజ్ఞానిక మహాసభలను జయప్రదం చేయండి



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర 6 వ విద్యా వైజ్ఞానిక మహాసభలను, నల్లగొండ లో విజయవంతం చెయ్యాలని జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పిలుపునిచ్చారు. శుక్రవారం టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర మహాసభల గోడపత్రికలను జడ్పీ సీఈవో వెంకటరెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు కేరవికుమార్ ప్రధాన కార్యదర్శి ఎస్ వెంకటేష్ మాట్లాడుతూ విద్య,వైజ్ఞానిక మహాసభలు నల్లగొండలో డిసెంబర్ 28 29 30 తేదీలలో జరుగుతున్నాయని ఇట్టి మహాసభలకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ మహాసభల్లో ప్రభుత్వ విద్యారంగంపై మేధావులతో లోతైన చర్చ జరుపబోతున్నామని తెలిపారు. ఈ మహాసభలకు మొదటిరోజు 28వ తేదీన ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ మాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి , ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మరియు రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే జంగయ్య, చావ రవి, ప్రొఫెసర్ కె. నాగేశ్వర్, ఆంధ్రజ్యోతి పూర్వ సంపాదకులు డాక్టర్ కే శ్రీనివాస్, కుమారి అయిషీ గోష్ లు వివిధ అంశాలపై విద్యా సదస్సులో ప్రసంగిస్తారు. సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ ఆధ్వర్యంలో సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు ఎస్ కిష్టయ్య జిల్లా ఉపాధ్యక్షులు పి ఉమాదేవి జిల్లా కోశాధికారి విభాస్కర్ జిల్లా కార్యదర్శులు డి అజయ్, హేమంత్ కుమార్, శివరాజ్, ఖాదరయ్య, జయంతి, అర్చన, జిల్లా నాయకులు హేమలత, కనకమ్మ,వివిధ మండలాల బాధ్యులు శంకర్ నాయక్, చంద్రయ్య, కథలయ్య, రాములు, అయూబ్,కన్నయ్య, ఎం శ్రీనివాస్, డబ్బ్యా చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌ల్లోనే ఇళ్ల లబ్దిదారులకు ఎంపిక

- ఎంపీడీవో జయరాం నాయక్



నవతెలంగాణ-నవాబ్‌పేట

ఇందిరమ్మ ఇండ్లను పేద బలహీన వర్గాలకు చెందిన ప్రజలకు మొదటి విడతగా లబ్దిదారులను గుర్తించి అర్హులైన వారికి ఎంపిక చేసి పంపిస్తామని మండల పరిధిలోని దొడ్డిపల్లి ,హన్మసాని పల్లి గ్రామాలలో గృహ జ్యోతి పథకంలో భాగంగా దరఖాస్తు చేసుకున్న లబ్దిదా రుల ఇండ్లను,స్థలాలను శుక్రవారం ఎంపీడీవో జయరాం నాయక్ ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులను గుర్తించి ఆన్లైన్లో నమోదు చేసే విధానాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం చేపట్టిన సర్వే ఇళ్ల స్థలాల కేటాయింపు విషయంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు.కార్యక్రమంలో ఏపీఓ జ్యోతి పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది తదితరులు ఉన్నారు.

కేసులను పారదర్శకంగా విచారణ చేయాలి



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

కేసులలో పారదర్శకంగా,పకడ్బందీ గా విచారణ చేపట్టాలని, కేసులలో నిందితులకు పడే శిక్షల శాతాన్ని పెంచాలని ఎస్పీ డి జానకి అన్నారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయం లోని సమావేశ హల్ సర్కిల్ వారిగా పోలీస్ అధికారులతో జిల్లా ఎస్పీ నెల వారి నేర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అధికారులు వ్యవస్థీకృత నేరాల పై దృష్టి పెట్టాలని , నమోదైనాప్రతి కేసులో పారదర్శకమైన లోతైన విచారణ చేపట్టాలని అన్నారు . పోలీస్ స్టేషన్ ల వారిగా గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల వివరాలను, కేసుల వివరాలను పరిశీలించారు. గ్రేవ్ కేసులలో లో ఉండడానికి గల కారణాలను పరిశీలించి కేసులను చేదించుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఎస్టిఎస్‌సి కేసుల వివరాలను, నమోదు అయిన పోక్సో కేసు వివరాలను పరిశీలించి ఆయా కేసులలో శిక్షల శాతాన్ని పెంచేందుకు పోలీస్ అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ రాములు, డీఎస్పీ వెంకటేశ్వర్లు, రమణ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ శివ కుమార్, ఇన్‌స్పెక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

నూతన జాతీయ విద్యా విధానం రద్దు చేయాలి

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెచ్చిన నూతన జాతీయ విద్యా విధానన్నా రద్దు కోసం అసెంబ్లీలో తీర్మానం చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రాజు డిమాండ్ చేశారు. శుక్రవారం అసెంబ్లీ ముట్టడి బయలుదేరిన నాయకుడు జడ్చర్ల దగ్గర పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కి తరలించారు. అరెస్టు చేసిన వారిలో తనతోపాటు,జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాజశేఖర్, లక్ష్మణ్ లక్ష్మణ్ ,రాజేష్ లను ఉన్నారని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నూతన జాతీయ విద్యా విధానం వలన పేద మధ్యతరగతి విద్యార్థులకు విద్యను దూరం చేసే కుట్రను చేస్తున్నారన్నారు.మతతత్వ భావజాలాన్ని విద్యార్థులపై రుద్దాలని కేంద్ర ప్రభుత్వం చూస్తుందన్నారు.నూతన జాతీయ విద్యా విధానం రద్దు చేసేంతవరకు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్రిస్మస్ వేడుకలు

నవతెలంగాణ- నవాబ్ పేట



నవాబుపేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్రిస్టమస్ వేడుకలని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పీఓ డాక్టర్ రఫిక్, స్థానిక మెడి కల్ ఆఫీసర్ డాక్టర్ శ్రావణ్ కుమార్ సమక్షంలో కేక్ కట్ చేసి క్రిస్టియన్ సోదర, సోదరీ మణు లకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది అందరూ పాల్గొన్నారు. తదుపరి విలేజ్ హెల్త్ రిజిస్టర్స్ ను ఆశా వర్కర్స్ కు డాక్టర్ రఫీ అందించారు.

అమ్మ అనలేరు.. అన్నం తినలేరు

మూడు పదుల వయసులోనూ చంటిపిల్లలే

- కుటుంబాన్ని పోషించాల్సిన వయసులో గోరుముద్దులు తింటున్న వైనం
- తల్లిదండ్రుల కన్నీరు
- లక్షలు ఖర్చు పెట్టాం.. ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి
- సకాలంలో పోలియో చుక్కలు వేయించుకోవాలని డాక్టర్ల సూచన

అల్లారు ముద్దుగా పెరుగుతూ.. గోరు ముద్దలు తింటూ అల్లరి చేసే పిల్లలను చూసి తల్లిదండ్రుల సంతోషానికి అవధులు లేకుండే.. బుడి బుడి నడకలు చూసి ఆనందబాష్పాలు రాల్చని రోజు లేదు. ఆ తర్వాత పడుతూ లేస్తూ కేరింతలు కొడుతూనే పాఠశాలకు పోతుంటే ఉన్నత స్థాయికి చేరుకుంటారని తల్లిదండ్రులు కలలు కంటారు. కానీ, ఇద్దరు కొడుకుల కాళ్లు చేతులు పక్షవాతంతో చచ్చుపడి మూడు పదుల వయస్సు వచ్చినా ఇంకా కొడుకులు కూలబడిపోతే ఆ తల్లిదండ్రుల పరిస్థితి ఎలా ఉంటుందో ఆలోచించండి. నోటి నుంచి మటా లేదు. కదలు.. మెదలరు. సైగలు సంకేతాలు తప్ప స్వతహాగా ఏమీ చేసుకోలేని స్థితి. పెరిగి పెద్దవారై తమను చూసుకుంటారనుకున్న తల్లిదండ్రులు బిడ్డలను చూసి వారు రోదించని రోజంటూ లేదు. వారికి స్నానం చేయించడం మొదలు అన్నీ తల్లిదండ్రులే చేయాల్సి వస్తోంది.



నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణానికి చెందిన నార్లకంటి జంగయ్య-రేణమ్మ దంపతులకు ఇద్దరు కుమారులు కిట్టు, వినయ్‌కిరణ్, కూతురు సబిత సంతానం. జంగయ్య ఆర్టీసీలో కండక్టర్. ఇద్దరు కుమారులు ఐదేండ్ల వయసు వచ్చే వరకూ ఆరోగ్యంగా ఉన్నారు. యూకేజీ చదువుతుండగా పెద్ద కుమారుడు కిట్టుకు కాళ్లు చేతులు ఒక్కసారిగా పనిచేయకుండా అయ్యి కుప్పకూలి పోయాడు. మాటలు పడిపోయాయి. సైగలతోనే సంకేతాలు ఇవ్వడం తప్ప ఏదీ చేప్పలేని స్థితికి చేరుకున్నాడు. రెండో కుమారుడు వినయ్‌కిరణ్ కూడా సరిగ్గా ఐదేండ్ల వయసు వచ్చే సరికి పక్షపాతం వచ్చింది. ఇద్దరూ జీవచ్ఛవాల్లా మారారు. ఇద్దరు కొడుకుల పరిస్థితిని చూసి తల్లిదండ్రులు తీవ్రంగా కుంగిపోయారు. వారికి వైద్యం కోసం ఉన్న మూడు ఇండ్లను అమ్మారు. మొదట తార్నాకలోని ఆర్టీసీ ఆస్పత్రిలో చేర్పించారు. ఆ తర్వాత నిమ్స్‌కు తరలించారు. ఆ తర్వాత నీలోఫర్‌లో చేర్పించారు. అయినా ఆరోగ్యం విషయంలో ఏమాత్రం మార్పు రాకపోతే శ్రీశైలంలో ఆయుర్వేద వైద్యం అందించారు. హైదరాబాద్‌లోని నారాయణగుడ అండవెల్లి న్యూరాలజిస్టు దగ్గర చూపించారు. తిరుపతిలో ఉన్న బర్డ్ ఆస్పత్రిలోనూ చికిత్స చేయించారు. గురు మిటికాల్, కామినేని ఆస్పత్రిలో న్యూరాలజిస్టు దగ్గర, నీలోఫర్ డాక్టర్ నాగభూషణం దగ్గర చికిత్స చేయి ంచారు. ముప్పై ఏండ్లనా ఈ వ్యాధికి చికిత్స రాలేదని తల్లిదండ్రులు కన్నీరు మున్నీరవుతున్నారు.





30 ఏండ్లు దాటినా కదలరు.. మెదల్లేరు

మూడు పదులు వయసు దాటినా కొడుకులిద్దరూ కదల్లేరు.. మెదల్లేరు. కనీసం సొంత పనులు కూడా చేసుకోలేరు. తల్లి రేణమ్మ ఏ పనులకు, శుభకార్యాలకూ వెళ్లకుండా చంటిబిడ్డల్లా కాపాడుకుంటున్నారు. వీరిని విడిచి తల్లి రేణమ్మ ఇంటి నుంచి కాలు బయటకు పెట్టడం లేదు. మా బిడ్డలకు ఎప్పటికైనా కాళ్లు చేతులు మంచిగా అవుతాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

వాక్సిన్ వేయిస్తే ప్రమాదం వచ్చేది కాదేమో..

ముఖ్యంగా ఈ వ్యాధి నుంచి తప్పించుకోవడానికి పోలియో డ్రాప్స్, వాక్సిన్ వేయిస్తే ఉపయోగకరంగా ఉండేది. 30 ఏండ్ల కిందట వాక్సిన్ అంతగా ప్రచారంలో లేదు. ఇప్పుడు ప్రభుత్వాస్పత్రుల్లో ఉచితంగానే లభి స్తున్నాయి. ప్రతి ఒకరూ వాక్సిన్ వేయించి తమ బిడ్డలను అంగవైకల్యం నుంచి కాపాడుకోవాలి.

మాణిక్యాల చెన్నయ్య,
అనిత కేర్‌వెల్ ఆస్పత్రి, నాగర్‌కర్నూల్

సేవ చేయడం కష్టతరంగా ఉంది: తల్లి

కాళ్లు చేతులు లేకున్నా.. శరీరం పెరిగి పోయింది. వారిని లేపడం నాకు కష్టతరంగా మారింది. వీరి కోసం నేను బయటకు వెళ్లడం లేదు. నాకు కూడా ఆరోగ్యం సరిగ్గా లేదు. ప్రభుత్వం స్పందించి మా బిడ్డలకు వైద్యం అందించేలా చర్యలు తీసుకోవాలి.

మూడు ఇండ్లు అమ్మి చికిత్స చేయించా

ఇద్దరు కుమారులు జీవచ్ఛవాల్లా మారారు. ఐదేండ్ల వరకు అందరి పిల్లల్లానే ఉన్నారు. ఉన్నట్టుండి ఇలా మారిపోయారు. నాకున్న మూడు ఇండ్లు అమ్మి చికిత్స చేయించాను. అయినా తగ్గలేదు. ఇప్పుడు వ్యాధి పెరిగి కదల్లేని స్థితికి చేరకుంటున్నారు. వారి వైద్యం కోసం ప్రభుత్వం చొరవ చూపి చికిత్స చేయించాలని కోరుతున్నాను.

తండ్రి జంగయ్య

కేజీబీవీ,సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యల పరిష్కరించండి : ఎస్ఎఫ్ఐ









నవ తెలంగాణ - మహబూబ్ నగర్/ రాజాపూర్ /హన్వాడ / మహ్మదాబాద్

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కేజీబీవీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ అన్నారు.శుక్రవారం కేజీబీవీ అర్బన్ రూరల్ మండలంలో ఉన్న పాఠశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో 15 పాఠశాలలున్నాయన్నారు.ఇందులో దాదాపు 3వేల మందికి పైగా విద్యార్థులు చదువుతున్నారని తెలిపారు. ఉద్యోగుల సమ్మెతో విద్యార్థులు విద్యకు దూరమై 11 రోజులు గడుస్తున్న ప్రభుత్వం ఏం మాత్రం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ప్రజా పాలన అంటూ రాష్ట్రంలో, విద్యార్థులకు విద్యా బుద్ధులు చెప్పే టీచర్స్ రోడ్ల పైన ధర్నా లు చేస్తుంటే ఈ ప్రభుత్వం ఏం చేస్తుందని నిల దీశారు .విద్యార్థులు చదువులేక హాస్టల్లో ఉండే విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి సర్వ శిక్ష అభియాన్, కేజీబీవీ కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. చేయకపోతే మరో రెండు రోజుల్లో అసెంబ్లీ ముట్టడిస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు ప్రవీణ్, నందు, ఈశ్వర్, శ్రీనాథ్ పాల్గొన్నారు.

జడ్చర్ల : కేజీబీవీ , సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యల పరిష్కరించంచాలని జిల్లా నాయకులు ప్రవీణ్ నందు ఈశ్వర్ శ్రీనాథ్ అన్నారు. జడ్చర్ల కేజీబీవీ కళాశాల ముందు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలోనిరసన చేశారు.కార్యక్రమంలో మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.







కరాటే విద్యార్థులకు సన్మానం



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

రాష్ట్రస్థాయి సీఎం కప్ కరాటే పోటీల్లో విద్యార్థులు ప్రతిభా చాటి పతకాలు సాధించాలని రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఉబేదుల్లా కొత్వాల్ అన్నారు. ఇటీవల జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో జరిగిన సీఎం కప్ జిల్లాస్థాయి కరాటే ఎంపికల్లో స్థానిక గాంధీ రోడ్ హై స్కూల్ లో కింగ్ ఫోటోకన్ అకాడమీ ఫౌండర్ జహంగీర్ పాషా ఖాద్రీ తో శిక్షణ పొందుతున్న కింగ్ షోటోకాన్ కరాటే క్లబ్ విద్యార్థులు ప్రతిభా చాటి ఈనెల 29 నుంచి హైదరాబాద్లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు క్లబ్ ఫౌండర్ జహంగీర్ పాషా ఖాద్రి తెలిపారు. జిల్లాస్థాయి పోటీల్లో సీనియర్ విభాగం కుమితేలో 55కేజి కేటగిరిలో మహమ్మద్ ఆర్ష జమీల్, o75కెజి లో మహమ్మద్ హజేఫ్ షరీఫ్, -60కేజీ లో మహమ్మద్ మోహినుద్దీన్, జూనియర్ విభాగంలో -61కేజీ లో ఎండి. బాలే షరీఫ్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఉబేదుల్ల కొత్వాల్ తన నివాసంలో కరాటే విద్యార్థులను అభినందించి పూలమాలలు, శాలువాలతో సన్మానం చేశారు.ఖలీద్ నవీద్ , ఖాజ ఖుతుబుద్దీన్ విద్యార్థులను కింగ్ షోటోకాన్ కరాటే క్లబ్ ప్రతినిధులు లక్ష్మణ్, చెన్న వీరయ్య, అబ్దుల్ జకీ, రఫిక్ పటేల్, బాలు మహేందర్, తిరుపతయ్య అభినందించారు.

నేడే విద్యార్థులకు విద్య పైన అవగాహన

నవతెలంగాణ- మిడ్జిల్



మండల కేంద్రంలోని జిల్లా ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం 9,10వ తరగతి విద్యార్థులకు పోటీ పరీక్షలలో విజయం ఎలా సాధించాలని అం శంపై చేయూత స్వచ్ఛంద సంస్థ ఆధారంగా విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహి స్తున్నట్లు చేయూత అధ్యక్షులు, వెంకటేష్, ప్రధాన కార్యదర్శి, శివ ప్రసాద్, కోశాధికారి రాఘవేందర్ రెడ్డి తెలిపారు. మండల కేంద్రాల్లో వారు విలేకరులతో మాట్లాడు తూ, పేద విద్యార్థులకు విద్యా వైద్యంపై అవగాహన సదస్సును గత ఐదు సంవత్సరాల నుండి చేయూత సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు వారు చెప్పారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మోటివేషన్ స్పీకర్ వేణు కళ్యాణ్,సినీ యాక్టర్, ప్రొడ్యూసర్ రచయిత ప్రముఖ వక్తిత్వ వికాస నిపుణుడు ప్రదీప్ కుమార్ జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి , పాలమూరు జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయ ,జిల్లా విద్యాశాఖ అధికారి , జిల్లా వైద్యశాఖ అధికారి మండల అన్ని శాఖల అధికారులు హాజరవుతున్నట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో చేయూత సభ్యులు రాజేష్ కుమార్ మాదిగ, పాషా, శ్రీనివా సులు, భీమ్‌రాజ్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాలలో బూట్ల పంపిణీ

నవతెలంగాణ - రాజాపూర్



రాజాపూర్ మండలంలోని ఉమ్మడి దొడ్లపల్లి గ్రామ పంచాయతీలో శుక్రవారం ఎమ్మెల్యే గారి మాతృమూర్తి శశికలా దిలీప్ రెడ్డి మీదుగా ప్రాథమిక పాఠ శాల విద్యార్థు లకు బూట్లు పంపిణీ చేశారు. అనం తరం వారు మాట్లా డుతూ జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరు ద్ రెడ్డి సొంత నిధులతో జడ్చర్ల నియోజక వర్గంలోని ప్రభుత్వ పాఠశా లల్లో 28 వేల మంది విద్యార్థులకు కానుకగా అందజేస్తున్న బూట్లు పంపిణీ అంద జేస్తున్నారు. అదే విధంగా వచ్చే సంవత్సరం నుంచి ప్రతి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బూట్లు పంపిణీ తో పాటు స్కూల్ బ్యాగ్, వాటర్ బాటిల్ అందజేస్తామని తెలిపారు.కాంగ్రెస్ మండల అధ్యక్షులు కత్తెర కృష్ణయ్య యాదవ్ మాట్లాడుతూ పిల్లలకు మంచి భరోసా ఇచ్చారు. నేటి బాలలే రేపటి పౌరులుగా ఎదగాలన్నారు.మీరు మంచిగా చదువుకొని ఉన్నత పదవులు పొందాలని మీ కాళ్ళ మీద మీరు నిలబడే విధంగా ఎదగాలన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు కత్తెర కృష్ణయ్య యాదవ్,యూత్ అధ్యక్షులు గణేష్, కాంగ్రెస్ నాయకులు నర్సింహ, రాఘవపూర్,నాయకులు మహేందర్ గౌడ్, నర్సింలు, తార్యనాయక్ పాఠశాల ఉపాధ్యాయబృందం పాల్గొన్నారు.

అమిత్‌షాను మంత్రి పదవి నుంచి తొలగించాలి

ప్రజాసంఘాల డిమాండ్



మహబూబ్‌నగర్‌లో..

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

అంబేద్కర్ రచించిన రాజ్యాంగం సాక్షిగా అంబేద్కర్ అవమానపరిచిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షాను తక్షణమే మంత్రి వర్గం నుంచి భర్త రఫ్ చేయాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు.శుక్రవారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సీఐటీయూ జిల్లా కార్యాలయం నుండి అమిత్ షా దిష్టిబొమ్మతో ప్రదర్శన నిర్వహించి అంబేద్కర్ చౌరస్తాలో నిరసన తెలిపి అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేశారు.కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కడియాల మోహన్,కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఆది, విష్ణువర్ధన్ మాట్లాడుతూ పార్లమెంటు సాక్షిగా మంగళవారం అంబేద్కరును అవమానపరుస్తూ, హేళన చేస్తూ, కించపరుస్తూ అమిత్‌షా మాట్లాడిన మాటలు రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి, దేశ ప్రజలను అవమానపరచ్చం దారుణం అన్నారు. తక్షణమే మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలన్నారు. మోడీ అమిత్ షా ల వైఖరిని ప్రజాతంత్ర వాదులు ,లౌకిక శక్తులు, ప్రజలు తీవ్రంగా ఖండించాలని వారు విజ్ఞప్తి చేశారు. అమిత్‌షా మోడీల ద్వయం భారతదేశంలో లౌక్యత్వాన్ని, ప్రజాస్వామ్యాన్ని, స్వేచ్ఛను హరిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని. ప్రశ్నించే శక్తులను మేధావులను, అభ్యుదయవాదులను ఊపా చట్టం పేరుతో జైలుకు పంపడం ,కేసులు పెట్టడం జరుగుతుందన్నారు. దీన్ని ప్రజలు తీవ్రంగా ఖండించాలన్నారు. ,దేశభక్తి ముసుగులో రాజ్యాంగం స్థానంలో మనుస్మృతి తీసుకురావడానికి వారు ప్రయత్నిస్తున్నారని దీన్ని తీవ్రంగా వ్యతిరేకించాలని ప్రజలకు వారు పిలుపునిచ్చారు. ఇందులో సిఐటియు జిల్లా కోశాధికారి బి చంద్రకాంత్, టౌన్ కన్వీనర్ జి రాజ్ కుమార్ ,ఆవాజ్ నాయకులు జాంగిర్, సిఐటియు నాయకులు గలెన్న,కెవిపిఎస్ నాయకులు మనోహర్ ,సురేష్ విజయ్ కుమార్, ఆంజనేయులు, శివకుమార్, విజయకుమార్,భాస్కర్ , శ్రీనివాసులు ,ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు

జడ్చర్ల : బి.ఆర్ అంబేద్కర్ గారిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షాను బర్తరఫ్ చేయాలి ప్రజా సంఘాలనాయకులు డిమాండ్ చేశారు. ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జడ్చర్ల మండల కేంద్రంలో గల తెలంగాణ చౌరస్తా ప్రాంగణంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ,కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా నాయకురాలు పోలే జగన్, జి లక్ష్మీదేవి మాట్లాడుతూ భారత రాజ్యాంగం 75 వ వార్షికోత్సవం పై రాజ్యసభలో జరిగిన చర్చలో అమిత్ షా అంబేద్కరును కించపరిచేలా మాట్లాడటం భారత రాజ్యాంగాన్ని అవమానించే విధంగా ఉందన్నారు. అదేవిధంగా భారత రాజ్యాంగం యొక్క స్ఫూర్తితో కేంద్ర హోం మంత్రి అయినటువంటి అమిత్ షా మంగళ వారం అంబేద్కర్ గారిని కించపరిచేలా మాట్లాడడం చాలా దుర్మార్గ మన్నారు. అదేవిధంగా కేంద్ర హోంమంత్రి పదవికి రాజీనామా చేయాలని.దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి ఈర్లపల్లి యాదయ్య, ఎండి మున్నా, గగారిన్, రాము తదితరులు పాల్గొన్నారు.



జడ్చర్లలో..



హన్వాడలో..

హన్వాడ : పార్లమెంట్ సాక్షి గా భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ను అవమానపరుస్తూ మాట్లాడిన కేంద్ర హోం శాఖ మంత్రి అమితాషా ను మంత్రి పదవి నుండి తొలగించాలని అమిత్‌షా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని తెలంగాణ రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘము బుద్దిస్ట్ సొసైటీ అఫ్ ఇండియా సంఘాల ఆధ్వర్యంలో హన్వాడ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏ లక్ష్మయ్య మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారం లోకి వచ్చిన తరువాత ప్రజా సమస్యలు పరిష్కరం చేయకుండా కులం మతం పేరుతో ప్రజల మధ్య చీలికలు తీసుకొస్తూ రాజకీయ పబ్బం గడుపుకొంటుందన్నారు. అంబేద్కర్ ను అవమానాపారుచడం దుర్మార్గమని అన్నారు. దేశ భక్తి ముసుగులో రాజ్యాంగం స్థానం లొ మనుస్మృతి తీసుకురావడానికి బీజేపీ ఆరెస్సెస్ బీజేపీ కి చెందిన ఎమ్మెల్యేలు,ఎంపీ లు ఎదో రకంగా కుట్ర చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలోనిర్మాణకమిటీ జిల్లా అధ్యక్షులు పతేపురం బాలకిష్టయ్య ,వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి రాములు, మునిమోక్షం మాజీ సర్పంచ్ రాములు, దళిత నాయకులు సాయిలు, వెంకటయ్య, చిన్నకేశ్యలు, రాములు ఉషయ్య పాల్గొన్నారు.

బాలికలు జాగ్రత్తలు పాటించాలి

• మండల వైద్యాధికారి డాక్టర్ భవాని రెడ్డి

నవతెలంగాణ - మదనాపురం



పాఠశాలలోని బాలికలందరూ జాగ్రత్తలు పాటించాలని మండల వైద్యాధికారిణి డాక్టర్ భవాని రెడ్డి అన్నారు. మదనాపురం మండల కేంద్రం లోని కేజీవీబీ పాఠశాలను శుక్రవారం సందర్శించి బాలికలకు అవ గాహన కల్పించారు.కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ బీటి రాణి, డిఈఓ విజయ్, ఏఎన్ఎం భారతమ్మ, ఆశా కార్యకర్త సుజాత, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థినీలు పాల్గొన్నారు.

ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలి : అదనపు కలెక్టర్

నవ తెలంగాణ- వనపర్తి



ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుంచి సేకరించిన వరి ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు ఆదేశించారు. శుక్రవారం పెబ్బేరు మండల పరిధిలోని పెబ్బేరు మార్కెట్ యార్డు, కంచిరావు పల్లి ఐకే.పీ, సహకార సంఘాల ద్వారా నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ సందర్శించారు. ధాన్యం సేకరణ నిబంధనల ప్రకారం జరగాలని, తేమ, తాలు, చెత్త లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులను సూచించారు. సేకరించిన ధాన్యాన్ని నిర్దేశించిన మిల్లులకు ఎప్పటికప్పుడు తరలించాలని అదేవిధంగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని నిర్వాహకులకు ఆదేశించారు. అకస్మాత్తుగా వచ్చే వర్షాల నుంచి ధాన్యానికి రక్షణ కల్పించే విధంగా టార్పాలిన్ లు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.

ఘనంగా శ్రీనివాసులు వర్ధంతి



నవతెలంగాణ- ఆత్మకూరు

కార్మిక ఉద్యమ నాయకుడు, అమరవీరుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని రాష్ట్ర కమిటీ సభ్యులు ఎండి జబ్బార్ అన్నారు.అమరచింత మండల కేంద్రంలో జి శ్రీనివాసులు 26వ వర్ధంతి సందర్భంగా మాట్లాడుతూ తేదీ 20. 12. 1998న నారాయణపేటలో జరిగే సమావేశానికి వెళ్లి తిరిగి వస్తున్న మార్గంలో ధన్వాడ సమీపంలో యాక్సిడెంట్ అయ్యి అమరుడయ్యాడని తెలిపారు.జి శ్రీనివాసులు అమరచింత గ్రామ పంచాయతీ వార్డు మెంబర్గా గ్రామంలో ప్రజలకు సేవ చేయడం. అలాగే ఉమ్మడి జిల్లాలో ఉన్నటువంటి బీడీ కార్మికుల జీవితాలపై సమగ్రంగా గ్రామాలు తిరుగుతూ వాళ్ల స్థితిగతులు అధ్యయనం చేస్తూ కార్మికుల జీవితాల పై యాజమాన్యంతో ఎప్పటికప్పుడు సమస్యల పరిష్కార మార్గం కోసం ఉద్యమ బాట పట్టారని తెలిపారు. అమరచింత ప్రాంతంలో కమ్యూనిస్టు పార్టీ ఏర్పాటు కోసం ఎన్నో నిర్బంధాలను ఎదుర్కొని ఈ ప్రాంతంలో కార్మిక రాజ్యం కోసం కృషిచేసిన నాయకుడని కొనియాడారు. జి శ్రీనివాసులు చనిపోవడం పార్టీకి కార్మిక ఉద్యమానికి దూరమై 26 సంవత్సరాలు గడుస్తున్న ఆయన చేసిన పోరాటాలు గుర్తున్నాయని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి జి ఎస్ గోపి, మండల నాయకులు బి వెంకటేష్ ,ఆర్యన్ రమేష్ ,ఎస్ అజయ్, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎస్ రాజు , టి రాఘవేంద్ర, రవి, కే శీను, బి విష్ణు ,కరుణాకర్, సీనియర్ నాయకులు శ్యాంసుందర్ ,బుచ్చన్న ,టి గోపాల్ పాల్గొన్నారు.

బోనాలతో సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన

• పాలిటెక్నిక్ కళాశాల నుంచి మర్రిగుంట వరకు ర్యాలీ



నవతెలంగాణ- వనపర్తి

తమ సమస్యలను పరిష్కారం చేయాలంటూ సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా శుక్రవారం బోనాలతో నిరసన వ్యక్తం చేశారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని మర్రికుంటలో సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారానికి 11వ రోజుకు చేరుకుంది. రాష్ట్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం వనపర్తి జిల్లా శాఖ నిరవధిక సమ్మె చేపట్టిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రతిపక్ష నేతగా నేటి సీఎం రేవంత్ రెడ్డి తమకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. గతంలోనూ సమ్మె చేపట్టామని, సీఎం ఇచ్చిన హామీలను అమలు చేయడంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. తక్షణమే ఉద్యోగ భద్రతతో కూడిన పేస్కేల్ అమలు చేయాలని ఉద్యోగులు డిమాండ్ చేశారు.

సమగ్ర ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

• ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మొగిలి



నవతెలంగాణ - మదనాపురం

సమగ్ర ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి తెలిపారు.మదనపురం మండల కేంద్రంలో ఉన్న కేజీబీవీ పాఠశాల ముందు విద్యార్థులతో కలిసి నిరసన చేపట్టారు. ఉద్యోగుల సమ్మెలో భాగంగా కస్తూర్బా బాలికల విద్యాలయం ఉపాధ్యాయు నీయుల సమ్మెబాట పట్టడంతో విద్యార్థినీలకి బోధన ఏడు రోజులుగా నిలిచిపోయిందన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగులు ఈనెల 6 నుండి సమ్మె చేస్తున్న కస్తూర్బా గాంధీ విద్యాలయంలో బోధన సిబ్బంది కాంట్రాక్ట్, రెసిడెన్షియల్ టీచర్స్ బోధ నేతల సిబ్బంది సమ్మెలో పాల్గొన్నారన్నారు.ఈ సమ్మె వల్ల విద్యార్థులకు బోధనపరంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయని,వారు సమ్మెలో ఉంటున్న నేపథ్యంలో విద్యా బోధన కుంటుపడిందన్నారు. విద్యార్థులకు తక్షణమే తరగతులు నిర్వహణ జరిగేలా చూడాలని, విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడకుండా తక్షణమే సమస్యలను పరిష్కరించి, ఉపాధ్యాయులు విధులకు హాజరయ్యే విధంగా ప్రభుత్వం స్పందించి సమగ్ర శిక్ష ఉద్యోగుల భద్రత కల్పించాలని వెల్లడించారు.వారికి కనీస వేతనం పే స్కేల్, ప్రతి ఉద్యోగికి జీవిత బీమా 10. లక్షలు,ఆరోగ్యశ్రీ బీమా 5 లక్షల సౌకర్యం కల్పించాలన్నారు. అదేవిధంగా విద్యాశాఖ నియామకంలో వెయిటేజ్ కల్పించాలని గుర్తు చేశారు.అరవై ఒక్క సంవత్సరాల నుండి పదవి విరమణ ఉన్నవారికి బెనిఫిట్ 20 లక్షలు కల్పించి ప్రభుత్వం గుర్తింపు కార్డును జారీ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు నిఖిల్,పాఠశాల బాలికలు తదితరులు పాల్గొన్నారు.

నూతన బేకరీ ప్రారంభం

నవతెలంగాణ- మదనాపురం

మదనాపురం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డుకు సంబంధించిన షటర్లలో మిస్టర్ చాయ్ యాజమాని ఖలీద్ గోల్డెన్ బేకరీని శుక్రవారం నూతనంగా ఏర్పాటు చేశారు.బేకరి ప్రారంభోత్సవానికి మాజీ జెడ్పీటిసి కృష్ణయ్య యాదవ్,మండల బీఆర్ఎస్ నాయకులతో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా బేకరిని ఏర్పాటు చేసుకున్న నలుగురు సోదరులు ఖలీద్, ఫయాజ్, ఇలియాజ్, వాజిద్ లకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యులు చాంద్ పాషా, టౌన్ అధ్యక్షులు ఆవుల బాలకృష్ణ ,మాజీ ఉపసర్పంచ్ డిసి అశోక్, సీనియర్ నాయకులు లక్ష్మారెడ్డి, అనిమోని మాసన్న, గోపాల్,పల్లెపాగ శివరాజ్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గన్నేపల్లి మనోజ్ కుమార్ తదితరులు ఉన్నారు.



ఇందిరమ్మ ఇండ్ల యాప్ సర్వే పూర్తి చేయాలి

• జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

నవతెలంగాణ-వనపర్తి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో తప్పులు లేకుండా చూసుకోవాలని, సర్వేను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం ఉదయం వనపర్తి లోని బసవన్నగడ్డ, వనపర్తి శివారు రాజానగరం వడ్డెగేరిలో జరుగుచున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఒక్కో సర్వేయర్ రోజుకు కనీసం 25 ఇళ్ళు పూర్తి చేయాలని ఆన్లైన్ లో డేటా నింపేటప్పుడు తప్పులు చేయవద్దని సిబ్బందిని సూచించారు. సర్వే చేసేటప్పుడు కుటుంబ సభ్యుల వివరాలు ఏమైనా తప్పులు ఉంటే సరి చేయాలని చెప్పారు. యాప్ లో ఏమైనా సాంకేతిక సమస్యలు ఉంటే ఉన్నతాధికారులకు తెలియజేయాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజనగరం శివారులోని అమ్మ చెరువు ను పరిశీలించారు. చెరువు కట్టపై ఏర్పాటుచేసిన లైట్లు వినియోగంలో ఉన్నాయా అని మునిసిపల్ కమీషనర్ ను అడిగి తెలుసుకున్నారు. కట్టపై క్లీనింగ్ చేయడంతో పాటు, ఉన్న ఖాళీ స్థలంలో ప్లాంటేషన్ చేయించాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ కు ఆదేశించారు.





ప్రాథమిక పాఠశాలలో ఆకస్మిక తనిఖీ

వడ్డెగేరి లో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు సమయానికి హాజరవుతున్నారా లేదా అని కలెక్టర్ ఆరా తీశారు. పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులకు గాను ఒకరే హాజరు ఉన్నారు. దీంతో ఉపాధ్యాయుల గత నెల రోజుల జియో టాగింగ్ అటెండెన్స్ విరాలు ఇవ్వాలని ఎంఈఓ కు చెప్పారు.

పాఠశాలలో విధులకు హాజరు కాని ప్రధానోపాధ్యాయుడికి షోకాస్ నోటీసు జారీ చేయాలని ఎంఈఓ కు ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని ఎంఈఓ కు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, తహసీల్దార్ రమేష్ రెడ్డి ఉన్నారు.

అమిత్‌షా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి

• రాస్తారోకో, దిష్టిబొమ్మ దహనం
• అమిత్‌షా ను బర్తరఫ్ చేయాలి
• ప్రజా సంఘాల నాయకుల డిమాండ్


వనపర్తిలో..



ఆత్మకూర్‌లో..


వనపర్తిరూరల్‌లో..


పాన్‌గల్..


మదనాపురంలో..

నవతెలంగాణ -వనపర్తి

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పట్ల రాజ్యసభలో అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షాను బర్తరఫ్ చేయాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.సీఐటీయూ, తెలంగాణ రైతు సంఘం, అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా), కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం తదితర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వనపర్తి అంబేద్కర్ చౌక్ లో శుక్రవారం నిరసన చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమం సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, జిల్లా అధ్యక్షులు ఏం. రాజు, తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. పరమేశ్వర చారి, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గంధం గట్టయ్య, అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ లక్ష్మి, పాల్గొని ప్రసంగించారు. అమిత్ షా రాజ్యసభలు లో అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. అమిత్ షా రాజ్యసభలో మాట్లాడుతూ అంబేద్కర్ , అంబేద్కర్ అంబేద్కర్ అంబేద్కర్ అని అంబేద్కర్ జపం చేయడం ఒక ఫ్యాషన్ అయిపోయిందన్నారు. అదే దేవుని తలుచుకుంటే స్వర్గానికి పోతారని మాట్లాడటం సరైనది కాదని దీనిని ప్రజా సంఘాలు ప్రజాతంత్ర వాదులు రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని తపనపడే వాళ్ళు దీన్ని ఖండించాలని అమిత్షా దేశ ప్రజలకు వెంటనే క్షమాపణ చెప్పాలని, మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.దళితుల వెనుకబాటుతనాన్ని అంటరానితనాన్ని తీవ్రంగా ప్రశ్నించి తన జీవితాన్ని బడుగు బలహీన వర్గాలకు అంకితం చేసిన మహనీయుడు అంబేద్కర్‌ని కొనియాడారు. అమిత్ షా అంబేద్కరును పలచన చేస్తూ వ్యాఖ్యలు చేయడం వాటిని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సమర్థించడాన్ని తీవ్రంగా ఖండించారు.భారత రాజ్యాంగ నిర్మాత రాజ్యాంగ రచన కమిటీ ఛైర్మన్ అంబేద్కర్ అని నేడు దళితులు, గిరిజనులు ,బలహీన వర్గాలకు అణగారిన వర్గాలకు రిజర్వేషన్లు ఉండడానికి ప్రధాన కారణం అంబేద్కర్ అని భారత రాజ్యాంగం అని అన్నారు. భారత రాజ్యాంగం మార్పు అనేది బీజెపి లక్ష్యం అని దాని స్థానంలో మనుధర్మ శాస్త్రాన్ని ప్రవేశపెట్టాలని యోజనలో భాగంగానే అమిత్ షా అంబేద్కరును ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేశారని అన్నారు. ఈ వ్యాఖ్యలు ఉద్దేశపూర్వకంగా చేసినవే తప్ప మరొకటి కాదని విమర్శించారు. హెూం మంత్రి వ్యాఖ్యలకు నిరసనగా ఈరోజు ఈ నిరసన కార్యక్రమం నిర్వహించామని వెంటనే అమిత్ క్షమాపణ చెప్పి, కేంద్ర మంత్రివర్గంలో మంత్రి పదవి నుండి రాజీనామా చేయాలని అన్నారు. లేనిచో భవిష్యత్తులో దశలవారీ పోరాటాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు డి కురుమయ్య, గంధం మదన్, జి.బాలరాజు ,జి .బాలస్వామి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు శాంతయ్య విజయ్ భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు డి.బాలరాజు, బి. కురుమయ్య, అఖిలభారత తంత్ర మహిళా సంఘం(ఐద్వా) జిల్లా అధ్యక్షులు సాయి లీల, నాయకులు ఉమాదేవి, రైతు సంఘం నాయకులు దేవేందర్, కెవిపిఎస్ నాయకులు బిసన్న తదితరులు పాల్గొన్నారు.

వీపనగండ్ల : కేంద్రమంత్రి అమిత్ షా దేశ ప్రజలకు చెప్పాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి బాల్ రెడ్డి, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు డి మురళి అన్నారు. మండల కేంద్రంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై కేంద్రమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యల కు నిరసనగా మండల కేంద్రంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో కార్యక్ర మాన్ని నిర్వహించారు. కేంద్ర మంత్రి అమిత్ షా రాజ్యసభలో మాట్లాడిన వాఖ్యాలు దేశ ప్రజలకు అవమాన పరిచే విధంగా ఉన్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం మను ధర్మాన్ని పెంచి పోషించేందుకు కుట్ర చేస్తుందని అందులో భాగంగానే వ్యాఖ్యలు చేయడం జరిగిందన్నారు. తక్షణమే కేంద్ర మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేసి అమిత్ షా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ సంఘం నాయకులు సిహెచ్ వెంకటయ్య, సీఐటీయూ నాయకులు ఆశన్న డివైఎఫ్ఐ నాయకులు జానీ, కల్లుగీత కార్మిక సంఘం నాయకులు వెంకటేశ్వర గౌడ్ రైతు సంఘం నాయకులు నరసింహ, ప్రజాసంఘాలనాయకులు కురుమయ్య, కేశవులు పాల్గొన్నారు

పాన్‌గల్ : రాజ్యాంగం నిర్మత డాక్టర్ఆర్ అంబేద్కర్ పై కేంద్ర హెూం శాఖ మంత్రి అమీషా చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని కోరుతూ పాన్గల్ మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా దగ్గర ప్రజా సంఘాల ఆధ్వర్యం లో నిరసన రాజ్యాంగం నిర్మాత బిఆర్ అంబేద్కర్ పై హెూం శాఖ మంత్రి అమీషా చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలన్నారు.మంత్రి పదవి నుంచి తొలగించాలని కోరుతూ ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో పాన్గల్ మండల కేంద్ర శుక్రవారం అంబేద్కర్ చౌరస్తా దగ్గర నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా తెలంగాణ గిరిజన సంఘం వనపర్తి జిల్లా ప్రధాన లకార్యదర్శి ఏం బాల్యా నాయక్ , కేవీపీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు భగత్ మాట్లాడుతూ రాజ్యాంగం నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై హెూం శాఖ మంత్రిగా అమీషా పార్లమెంట్ నిండు సభలు చేసిన వ్యాఖ్యలను వారు తీవ్రంగా ఖండించారు కేంద్ర మంత్రి నుండి తొలగించాలని వారు డిమాండ్ చేశారు.కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం జిల్లా నాయకులు రాజు నాయక్ ,మండల నాయకులు దాసు నాయక్, వెంకటయ్య నాయక్ కేవీపీఎస్ మండల నాయకులు శేఖర్ భీమయ్య జిల్లా రైతు సంఘం నాయకులు జములయ్య భీమయ్య వెంకట్ రెడ్డి సిఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి సూర్యవంశం రాము తదితరులు పాల్గొన్నారు.

మదనాపురం : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పై కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని బేషరతుగా క్షమాపణ చెప్పాలని కేవీపీఎస్ డిమాండ్ చేశారు.మదనాపురం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు శుక్రవారం అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు వెంకట్ రాములు మాట్లాడుతూ.. కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా రాజ్యసభలో చేసిన వ్యాఖ్యలు దేశ ప్రజల్ని అవమానించడమేనని అన్నారు. మనువాద రాజ్యాంగాన్ని అమలుచేసేందుకు బిజెపి ప్రయత్నాలు చేస్తుందన్నారు. ఇందుకు అమిత్ షా వ్యాఖ్యలే నిదర్శనమని వెల్లడించారు.సామాజిక న్యాయం కోరుకునే వారందరికీ స్ఫూర్తి ప్రదాతైన అంబేద్కర్ ను అవమానించడం బీజేపీ ,ఆర్ఎస్ఎస్ కు సంబంధించిన నాయకులు,మంత్రులకు పరిపాటిగా మారిందన్నారు. బాధ్యతమైన హోదాలో ఉన్న కేంద్ర హోం మంత్రి అమిత్ షా రాజ్యసభలో "అంబేద్కర్, అంబేద్కర్, అంటూ హేళనగా చేసినందున కేంద్ర మంత్రి పదవికి రాజీ నామా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుడు చీర్ల ప్రసాద్, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు,చిరంజీవి, మాసన్న,సత్యన్న,ఎస్సీఆర్డీ మండల అధ్యక్షుడు చెన్నయ్య, కేవీపీఎస్ మండల నాయకులు మనివర్ధన్, ఎస్ఎఫ్ఐజిల్లా ఉపాధ్యక్షులు మొగిలి నాయకులు నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ : అమరచింత మండల కేంద్రంలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు శ్యాంసుందర్ అజయ్. వ్యకస జిల్లా అధ్యక్షులు రాజు. సీపీఐ(ఎం) మండలకార్యదర్శిగోపి. రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు . వెంకటేష్. సీఐటీయూ జిల్లా సహాయకార్యదర్శి.రమేష్ మాట్లాడుతూ. భారత రాజ్యాంగంపై ప్రమాణం చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా పార్లమెంట్ ఉద్దేశించి అంబేద్కర్ అనేది ఒక ఫ్యాషన్ అయిందంటూ అవహేళన చేసి మాట్లాడడం అంబేద్కర్ పట్ల బీజేపీకి ఉన్న వ్యతిరేకత ఆ రూపంలో అర్థమైందని విమర్శించారు. వెంటనే హోమంత్రిగా ఎంపీ సభ్యత్వానికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.దేశ ప్రజలకు హోం మంత్రి బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మార్చి మనువాదం ను దేశ ప్రజలపై రుద్దలానే అక్కసుతో ఈ విధంగా బీజేపీ. అంబేద్కర్ పట్ల రాజ్యాంగం పట్ల విషపూరితంగా ప్రవర్తిస్తున్నదని దీనిని ప్రతి ఒక్కరు ఖండించాలని కోరారు.కార్యక్రమం అరుణ్, బుచ్చన్న ప్రకాష్. రవి,షేము, మహిమద్. అంజి పాల్గొన్నారు.

వనపర్తి రూరల్ : పార్లమెంట్ లో హెూం శాఖ మంత్రి అమిత్ షా భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ను అవమానించేలా మాట్లాడిన వాఖ్యాలను గాను ధర్మ సమాజ్ పార్టీ తీవ్రంగా ఖండించారు. శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ లో అంబేద్కర్ విగ్రహం వద్ద ఆ పార్టీ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు వీరపాగ రామకృష్ణ మాట్లాడుతూ అమిత్ షా దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని అన్నారు. దేశంలో అత్యున్నత స్థానంలో ఉండి, భారతదేశ హెూంశాఖ కేంద్ర మంత్రిగా ఉన్న అమిత్ షా అంబేద్కర్ పేరు కన్నా దేవుడి పేరు జపిస్తే ఏడు జన్మల స్వర్గం ప్రాప్తిస్తది అని అంబేద్కర్ పేరును అవమానపరిచేలా మాట్లాడడం చాలా సిగ్గుచేటు అందుకు వెంటనే బెశరత్‌గా అంబేద్కర్ కు ఈ దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వనపర్తి నియోజకవర్గ కంటెస్టెడ్ అభ్యర్థి ఎల్లయ్య,పార్టీ జిల్లా నాయ కులు చిన్నపాగ అశోక్, నత్తిసుధాకర్, కురుమన్న, ఎల్లస్వామి,గంధం నాగరాజు, రవి,మధు, సుధాకర్, మన్యం, ఆంజనేయులు, విజయ్,ఆంజనేయులు పాల్గొన్నారు.

వనపర్తి: వనపర్తి పట్టణం అంబేద్కర్ చౌక్ లో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా కొంతసేపు ఉద్రిక్తత చోటు చేసుకుంది. దహనం చేసేందుకు తయారుచేసిన దిష్టిబొమ్మను అంబేద్కర్ చౌక్ లోనే కార్యకర్తలు రహస్య ప్రదేశంలో ఉంచారు. దిష్టిబొమ్మ దహనాన్ని అడ్డుకునేందుకు రంగ ప్రవేశం చేసిన పోలీసులు దిష్టిబొమ్మలను కాల్చొద్దని పోలీసులు నేతలకు నచ్చచెప్పుతుండగానే,ఒక పోలీస్ కానిస్టేబుల్ రహస్య ప్రదేశంలో కార్యకర్తలు ఉంచిన దిష్టిబొమ్మను గుర్తించి తీసుకొని పరుగు తీయటం నాయకులు, కార్యకర్తలు గమనించి కానిస్టేబుల్ వెంట పరుగులు తీశారు.దిక్కుతోచని కానిస్టేబుల్ పక్కనే ఉన్న డ్రైనేజీలో దిష్టిబొమ్మను పడేసి వెళ్లిపోయారు. నాయకులు కార్యకర్తలు మురుగు కాల్వల లో ఉన్న దిష్టిబొమ్మ వద్దనే కొంతసేపునిరసన తెలిపారు.అంతటితో ఆగక మరో దిష్టిబొమ్మను తయారుచేసి దహనం చేసేందుకు సిద్ధం కాగా పోలీసులు మళ్లీఅభ్యంతరం తెలిపారు. అయితే పోలీసుల కళ్ళుగప్పి అంబేద్కర్ చౌక్ లోనే దిష్టిబొమ్మను దహనం చేశారు.కాలుతున్న దిష్టిబొమ్మ కొంత భాగాన్ని పోలీసులు ఎత్తుకెళ్లారు. మొదట తయారుచేసి ఉంచిన అమిత్‌షా దిష్టిబొమ్మను పోలీసులు ఎత్తుకెళ్లడంపై అభ్యంతరం తెలుపుతూ నాయకులు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. దిష్టిబొమ్మను కాల్చేందుకు చట్టపరంగా అనుమతి లేకుంటే తమను అరెస్టు చేయాలన్నారు.

అమిషాను భర్తరఫ్ చేయాలి : నేతలు

దేశంలో బడుగు వర్గాల దేవుడు ఆశాజ్యోతి బాబా సాహెబ్ అంబేద్కర్ అని ఆయనను అవహేళన చేసిన కేంద్ర మంత్రి అమిత్ షాను మంత్రి పదవి నుంచి తొలగించాలని సీపీఐ పట్టణ కార్యదర్శి రమేష్, ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండి కుతుబ్ డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ.. అమిత్ షా చెబుతున్న దేవుడు ఎవరికి ఏం చేశాడో చెప్పాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారా ఎస్సీ ఎస్టీ బీసీ బడుగు బలహీన వర్గాలు సమాజంలో గౌరవంగా తలెత్తుకు బతుకుతున్నాయని ఉద్ఘాటించారు. ఇది జీర్ణించుకోలేని మనువాది అమిత్ షా ఆయనను అవహేళన చేశారన్నారు. ఖబర్దార్ అమిత్ షా అంటూ హెచ్చరించారు. అంబేద్కర్ను అవమానిస్తే చూస్తూ ఊరుకోమని, ప్రజలను సమీకరించి పోరాడుతామన్నారు. బీజేపీకి బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. సిపిఐ,ఎన్ఎఫ్ఐడబ్ల్యు, ఏఐటీయూసీ,ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్,జిల్లా నేతలు కళావతమ్మ, రమేష్,కుతుబ్,గోపాలకృష్ణ, ఎత్తం మహేష్,పార్దిపురం రామకృష్ణ ఎత్తం విష్ణు,యూనుస్,రవి, రాంబాబు బన్నీ, యుగంధర్,బాలు,కేశపాగ సందీప్,పవన్ పాల్గొన్నారు.


వీపనగండ్లలో..





రైతులకు రుణమాఫీ చేసి, భరోసా ఇవ్వాలి


- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు



నవతెలంగాణ-పెంట్లవెల్లి

రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసి, రైతు భరోసా కల్పించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో సీపీఐ(ఎం) ముఖ్య కార్యకర్తల సమావేశం డి.ఈశ్వర్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్న ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదని ప్రభుత్వాన్ని విమర్శించారు. రైతులకు 2 లక్షల రుణమాఫీ నేటికీ ఎక్కడ కాలేదని ఈ పెంట్లవెల్లి మండలంలో సహకార సంఘంలో ఉన్న రైతులకు ఒక్కరికి కూడా రుణమాఫీ కాలేదని వారికి రుణమాఫీ చేయాలని, అట్లాగే రైతు భరోసా నేటికి ఇవ్వలేదని అప్పుడు ఇప్పుడు అంటూ కాలయాపన చేస్తుందని ప్రభుత్వాన్ని విమర్శించారు. ధాన్యం పండించిన రైతులకు సన్న దొడ్డు రెండు రకాల వడ్లకు రూ.500 బోనస్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు అశోక్,కొల్లాపూర్ మండల కార్యదర్శి బి.శివ వర్మ తార సింగ్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

'వడ్ల తూకాలలో అవకతవకలను అరికట్టాలి'



నవతెలంగాణ-కొల్లాపూర్

వడ్ల తూకాలలో అవకతవకలను అరికట్టాలని గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్.అశోక్ డిమాండ్ చేశారు. శుక్రవారం కొల్లాపూర్ వ్యవసాయ మార్కెట్, గ్రామాలలో వడ్ల బీట్లలో తూకంలో జరుగుతున్న అవకతవకలపై, సన్న వడ్లతో పాటు లావు వడ్లకు రూ.500 బోనస్ వర్తింపజేయాలని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ గోవింద రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు ఏ.వెంకట్, వ్యవసాయ కార్మిక సంఘం కొల్లాపూర్ మండల ఉపాధ్యక్షులు జల్లాపురం సురేందర్, గిరిజన సంఘం నాయకులు సేవ్యానాయక్, రైతులు ఎల్లయ్య, శేఖర్, సత్యనారాయణ, ఈశ్వర్, నరేష్ పాల్గొన్నారు.

'తప్పు సర్టిఫికెట్లతో.. ఉద్యోగాలు పొందిన వారిని తొలగించాలి'



నవతెలంగాణ-అచ్చంపేట

మైదాన ప్రాంత గిరిజనులు తపుడు ఏజెన్సీ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు పొందిన వారిని తొలగించాలని గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి శంకర్ నాయక్ డిమాండ్ చేశారు. శుక్రవారం అచ్చంపేట ఆర్డీవోకు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో గిరిజన సేవా సంఘం తాలూకా కార్య దర్శి దగ్గు నాయక్ గిరిజన నాయకులు లక్ష్మణ్ బాలు వెంకట్రావు తదితరులున్నారు.

భూమి కొనుగోలు విషయంలో బెదిరింపులకు పాల్పడుతున్న లింగాల ఎస్సై..?

- చెప్పుకోరాని మాటలతో అవమానపరిచాడు
- బాధితుడు పురుషోత్తం ఆరోపణ



నవతెలంగాణ-అచ్చంపేట

లింగాల ఎస్సై నాగరాజు అప్పాయిపల్లి గ్రామానికి చెందిన పురుషోత్తంను శుక్రవారం ఉదయం స్టేషన్ పిలిపించి పత్రికలో రాయలేని మాటలతో నన్ను అవమానపరచాడని, ఒక భూమి కొనుగోలు చేస్లో ఎమ్మెల్యే జోక్యం చేసుకొని బెదిరింపులకు పాల్పడుతున్నాడని బాధితు డు పురుషోత్తం ఆరోపించారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ, రౌడీ షీటర్ కేసు నమోదు చేస్తా అంటూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని, ఎస్సై నాగరాజు స్టేషన్‌లో నన్ను చెప్పుకోలేని మాటలతో అవమాన పరిచాడని బాధితుడు వాపోయాడు. పది మందిలో నా ఇజ్జత్ పోయింది అందుకే నేను పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంటానని పురుగుల మందు డబ్బా చూపిస్తూ.. నా చావుకు లింగాల ఎస్సై నాగరాజు కారణం అంటూ బాధి తులు పురుషోత్తం ఆవేదన వ్యక్తం చేశాడు. వీడియో రికార్డు చేసి స్నేహితులకు, సన్నిహితులకు కుటుంబ సభ్యులకు పంపించాడు. అప్రమత్తమైన కుటుంబ సభ్యులు వెంటనే బాధితున్ని ఇంటికి తీసుకెళ్లారు. లింగాల పోలీస్ స్టేషన్ వివాదాలతో పేపర్లోకి ఎక్కుతుంది. గత నెల రోజుల క్రితమే ఇక్కడ పనిచేసిన ఎస్సై జగన్మోహన్‌రావు ఇద్దరు యువ కులకు గుండు గీయించిన విషయంలో అధికారులు బదిలీ చేశారు. మళ్లీ ఇప్పుడు ఎస్సై నాగరాజు భూమి కొనుగోలు విషయంలో పురుషోత్తంను బెదిరింపులకు పాల్పడడం లింగాల పోలీస్టేషన్‌లో ఏం జరుగుతుందో ఎవరికి అంత చిక్కడం లేదు. ఇక్కడికి వచ్చిన ఎస్ఐలు ఎందుకిలా ప్రవర్తిస్తున్నారని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.

ఆటో యూనియన్ల అరెస్టులు తగవు

నవతెలంగాణ-కోడేరు

ఆటో యూనియన్ల అరెస్టులు తగవని ఆటో యూనియన్ నాయకుడు మిద్దె రాజు అన్నారు. ప్రభుత్వం ఆటో డ్రైవర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే వరకు పోరాడుతామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు లక్ష్మణ్, ఆటో యూనియన్ అధ్యక్షుడు తుర్కదిన్నె రాములు, బద్దుల బాలస్వామి, దానయ్య, బాలకృష్ణ, రాముడు తదితరులు ఉన్నారు.

పాఠశాలకు నీళ్ల ట్యాంకు వితరణ

నవతెలంగాణ-బిజినేపల్లి

మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు క్లాస్మేట్ క్లబ్ ఆధ్వర్యంలో పాఠశాలకు విద్యార్థులకు నీటి అవసరాల నిమిత్తం రూ.6వేల విలువ గల వాటర్ ట్యాంకును దాతలు వాస రాఘవేందర్, గంధం వెంకటేష్ అందజేసిన ప్లాస్టిక్ వాటర్ ట్యాంక్‌ను మండల విద్యాధికారి రఘునందన్ పాఠశాల ప్రధానోపాధ్యాయులకు శుక్రవారం అందజేశారు. కార్యక్రమాని క్లాస్మేట్ క్లబ్ జిల్లా బాధ్యులు గాడి సురేందర్, ప్రధానోపాధ్యాయురాలు మాలతి, ఉపాధ్యాయులు అరవింద్, జ్ఞానేశ్వర్, సుధాకర్, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కిన్నెర బలగం మొగలయ్య ఘన నివాళులు

పెద్దకొత్తపల్లి : కిన్నెర మొగులయ్య మరణం కళాకారులకు తీరంలోటని బేడ బుడగ జంగాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు గడ్డం మల్లికార్జున్, గౌరవ అధ్యక్షులు నిడుగొండ కృష్ణయ్యలు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బేడ బుడగ జంగాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గడ్డం మల్లికార్జున్ ఆధ్వర్యంలో బలగం మొగులయ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మండల బేడ బుడగ జంగాల పోరాట హక్కుల సమితి మండల అధ్యక్షుడు గడ్డం సుభాష్ బేడ బుడగ జంగాల హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు గడ్డం యాదగిరి, గడ్డం నరహరి, మండల యూత్ అధ్యక్షుడు గడ్డం సహదేవుడు, కోశాధికారి గడ్డం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'పంటలకు తెగులు రాకుండా చర్యలు చేపట్టాలి'

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

రైతులు యాసంగి పంటలో తెగుళ్ల రాకుండా సస్య రక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి శిరీష రైతులకు సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని పెద్దకారపాములలోని పంటలను ఆమె పరిశీలించారు. కార్యక్రమంలో పెద్ద కార్పాముల క్లస్టర్ ఏఈఓ జానకి రామ్ యాదవ్, సింగల్ విండో వైస్ చైర్మన్ మెరుగు రాజు యాదవ్, రైతులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు టి.శేఖర్ ఎన్నిక

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ముఖ్యమంత్రి క్రీడా సంబరాలలో భాగంగా నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలో జరిగిన జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో డిస్కస్ త్రో అండర్-14 విభాగం నందు ద్వితీయ స్థానంలో సిల్వర్ మెడల్‌ను పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యార్థి టి.శేఖర్ దక్కించుకున్నాడని వ్యాయామ ఉపాధ్యాయుడు బాలు తెలిపారు. ఈనెల 31న వరంగల్ జిల్లా హనుమకొండలో జరిగే సీఎం సీయూపీ రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొననున్నట్లు తెలిపారు. అనంతరం విద్యార్థి టి.శేఖర్‌ను మండల విద్యాధికారి శ్రీనివాసరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, పార్టీల నాయకులు అభినందించారు.

సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలి : తహసీల్దార్



నవతెలంగాణ-తాడూర్

సామరస్యంగా పరిష్కరించుకోవాలని తహసీల్దార్ కిరణ్మయి అన్నారు. తాడూరు మండల కేంద్రంలోని భూ సర్వేలో పొరపాటున ఒకరి భూమి ఒక్కరి పేరు మీద నమోదు కావడంతో ధరణి అనంతరం వారి భూమి వారి పేరు మీద రాకుండా ఎన్నో ఇబ్బందులకు గురి అయ్యారు. ఈ విషయాన్ని రైతులు తాళ్లపల్లి వెంకటమ్మ కందాల బాలమసన్నలు తహసీల్దార్ కిరణ్మయి దృష్టికి తీసుకువెళ్లారు. ఇరువురితో మాట్లాడి సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవాలని, ఎలాంటి తగాదాలకు తావివ్వకుండా ఆ పొరపాటును సరిదిద్దుకోవాలని వారికి సూచించారు. అనంతరం ఇరువురు ఒప్పుకొని భూమిని పట్టా చేయడం జరిగింది. అంతరరం ప్రొసీడింగ్ రైలకు అందిచడం జరిగింది. ఈ సందర్భంగా తహసీల్దార్ కిరణ్మయికి, డిప్యూటీ తహసీల్దార్ మహమ్మద్ అలీకి రైతులు కృతజ్ఞతలు తెలిపారు. రైతులు భీమయ్య, రాజు, శేఖర్, వెంకటయ్య, అలివేల, వీరయ్య తదితరులు ఉన్నారు.

కేంద్ర హోం మంత్రి అమిత్ షాను..

పార్లమెంట్ నుంచి బహిష్కరించాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు

నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

పార్లమెంటులో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌ను అవమానపరిచే విధంగా వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షాను పార్లమెంటు నుంచి బహిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు అజనేయులు డిమాండ్ చేశారు. అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనగా పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సీఐటీయూ, కేవీపీఎస్, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన చేపట్టారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పరుశరాములు, జగన్, సీనియర్ నాయకులు ఏపీ మల్లయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బాలయ్య, కానుగుల జంగయ్య, రైతు సంఘం బాల్ రెడ్డి, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ రూరల్ : పార్లమెంటులో అంబేద్కర్‌ని అవమానించిన అమిత్ షాను అరెస్టు చేయాలని పదవి నుంచి భర్తరఫ్ చేయాలని కొల్లాపూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన చేశారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు హనుమంతు, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు అశోక్, వ్యవసాయ కార్మిక సంఘం మండలం అధ్యక్షులు జల్లాపురం సురేందర్, నాయకులు సేవ్య నాయక్, స్వామి తదితరులున్నారు.

పెంట్లవెల్లి : బడుగు బలహీన వర్గాల ప్రజల బ్రతుకులను ఒక్క రాజ్యాంగం ద్వారా మాకు కల్పించిన దేవుడు అంబేద్కర్ అని పీవీ రావు, మాలమహానాడు రాష్ట్ర నాయకులు గోవు రాజు అన్నారు. మండలం కేంద్రంలో శుక్రవారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో పీవీ రావు మాల మహానాడు నాయకులు వెంకటేష్, వేటూరి వెంకటయ్య, మూలే గోపాలకృష్ణ, అవుట చెన్నయ్య, ఏటూరి శ్రీనివాసులు, తిమ్మస్వామి, బ్యాగరి సురేషు, కోట్ల బాలు పాల్గొన్నారు. అలాగే అంబేద్కర్‌ను అవమానించిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా తక్షణమే తన మంత్రి పదవికి రాజీనామా చేసి బహిరంగ క్షమాపణలు చెప్పాలని నాగర్‌కర్నూల్ జిల్లా డీసీసీ ప్రధాన కార్యదర్శి కబీర్ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

వంగూరు : అంబేద్కర్‌ని అవమాన పరిచిన హోం మంత్రి అమిత్ షాని మంత్రి వర్గం నుంచి బర్తరఫ్ చెయ్యాలని మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో అమిత్ షా దిష్టి బొమ్మ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. కార్యక్రమంలో బి.శివరాములు, సీఐటీయూ మండల కార్యదర్శి, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మీసాల స్వామి, మాజీ అధ్యక్షులు బి.కోటయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బి.బాలస్వామి, మండల నాయకులు నందు, జగన్, జంగయ్య, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు, యువ నాయకులు బి.కృష్ణ, అశోక్, రమేష్, శ్రీను, ఎస్సీ సెల్ నాయకులు ఆరికంటి లక్ష్మయ్య పాల్గొన్నారు.

తెలకపల్లి : రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పై కేంద్ర మంత్రి అమీషా చేసిన అనుచిత వాక్యాలపై తక్షణమే పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు నందిపేట భాస్కర్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని నెహ్రూ చౌరస్తాలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు చిటికెల రామకృష్ణ, కేవీపీఎస్ మండల నాయకులు హుస్సేన్, హమాలీ కార్మికులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ : కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా తన మాటలను వెనక్కి తీసుకొని దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని మాలల చైతన్య సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మద్యల రామ్‌దాస్ డిమాండ్ చేశారు. శుక్రవారం కేంద్ర ప్రభుత్వం తక్షణమే మంత్రి వర్గం నుంచి అమిత్ షాను భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ మాలల చైతన్య సమితి ఆధ్వర్యంలో కొల్లాపూర్ పట్టణం అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో మాలల చైతన్య సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మద్దెల రాందాస్, తాలూకా అధ్యక్షులు అవుట ఎర్ర శ్రీనివాసులు, మాలల చైతన్య సమితి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తాడూర్ : కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాను మంత్రివర్గం నుంచి తొలగించాలని మండలం కేంద్రంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మ దహనం చేశారు. కార్యక్రమంలో ఏఐటీసీయూ జిల్లా కార్యదర్శి మారేడు శివశంకర్, సీపీఐ(ఎం) గ్రామ శాఖ కార్యదర్శి వెన్నుపోతుల కాశన్న, నాయకులు వెంకటస్వామి, శంకర్, అంబేద్కర్ సంఘం నాయకులు ఆంజనేయులు, చింత సత్తి, వెనుపోతుల పర్వతాలు, కురుమయ్య, కాశీ విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

కోడేరు : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షాను మంత్రి పదవి నుంచి తక్షణం బర్తరఫ్ చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య ఆధ్వర్యంలో శుక్రవారం జనుంపల్లి గ్రామం అంబేద్కర్ కుడలిలో అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పి.శివశంకర్ వరప్రసాద్, డీవైఎఫ్ఐ నాయకులు రామస్వామి, మహేందర్, శివకుమార్, శ్రీకాంత్, సాయి, ఈశ్వర్, హుస్సేన్, నాగేంద్ర, పవన్ తదితరులు పాల్గొన్నారు















కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డి.ఈశ్వర్



నవతెలంగాణ-కొల్లాపూర్

మున్సిపాలిటీలలో పనిచేస్తున్న మున్సిపల్ ఉద్యోగ కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డి.ఈశ్వర్ డిమాండ్ చేశారు. శుక్రవారం కొల్లాపూర్ పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ జూనియర్ అసిస్టెంట్ మౌలాలికి కార్మికులతో కలిసి వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాల నుంచి మున్సిపాలిటీలలో కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ పేరుతో కార్మికులు విధులను నిర్వహిస్తున్నారని కానీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వీరికి ఏటువంటి ఉద్యోగ భద్రత కల్పించడం లేదన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ వంటి సౌకర్యాలు కల్పించకుండా కార్మికులతో వెట్టిచాకిరి చేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపాలిటీలలో విధులు నిర్వహిస్తున్న కార్మికులకు రక్షణ పరికరాలు, సబ్బులు నూనెలు వంటివి సక్రమంగా అందజేయకపోయిన కార్మికులు వారి ఆరోగ్యాన్ని, ప్రాణాలను సైతం పణంగా పెట్టి పట్టణాలను పరిశుభ్రంగా ఉంచుతున్నారని, అటువంటి కార్మికుల పట్ల ప్రభుత్వాల నిర్లక్ష్య ధోరణి సరికాదన్నారు. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం ఐక్యంగా ఉండి పోరాడాలని పిలుపునిచ్చారు. మున్సిపాలిటీలలో కాంట్రాక్ట్ అండ్ అవుట్ సోర్సింగ్ కార్మికులు పదవి విరమణ పొందిన తరువాత వారి వారసులను విధులలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు శేఖర్, కార్యదర్శి వెంకటరమణ, కృష్ణ, ప్రసాద్, భగవాన్, రాము, రఘువీరన్ గౌడ్, శ్రీకాంత్, అఖిల్, చంద్రకళ, గోవిందమ్మ, మున్నయ్య, చిరంజీవి, నాగలక్ష్మి, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల కడుపు మాడుతున్న వేతనాలు ఇవ్వలేని రాష్ట్ర ప్రభుత్వం



నవతెలంగాణ-పెంట్లవెల్లి

గ్రామ పంచాయతి కార్మికుల కడుపులు మాడుతున్నా వేతనాలు ఇవ్వలేదని రాష్ట్ర ప్రభుత్వమని సీఐటీయూ జిల్లా ఉపాధ్యాక్షుడు డి.ఈశ్వర్ ప్రభుత్వంపై మండిపడ్డారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికులకు ఆరు నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులతో కలిసి ధర్నా నిర్వహించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జూనియర్ అసిస్టెంట్ వెంకట్‌స్వామికి అందించారు. ఈ సందర్భంగా ఈశ్వర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు ఆరు నెలల నుంచి కడుపులు మాడుతున్నా వేతనాల అందించని రాష్ట్ర ప్రభుత్వమని ఆయన ప్రభుత్వంపై మండిపడ్డారు. గ్రామపంచాయతీ కార్మికులకు ఆరు నెలల నుంచి వేతనాలు రాకుంటే వాళ్ళు ఎలా జీవిస్తారని అని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభాగ్యం అంటే ఇదేనా అని ప్రభుత్వంపై మండిపడ్డారు. రెక్కాడితే గాని డొక్కాడని కార్మికులకు వేతనాలు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వాలు కాలయాపన చేస్తుందని ప్రభుత్వాలపై మండిపడ్డారు. కార్మికుల హక్కులకై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాలు నిర్వహించే తమ హక్కులను సాధించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.హనుమంతు, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి చిట్టెమ్మ, బాలరాజు, దేవమ్మ చెన్నమ్మ, లక్ష్మి, రజిత ఉన్నారు.

వెంకట్ రెడ్డి సేవలు చిరస్మరణీయం

- రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చిలుక బాల్‌రెడ్డి

నవతెలంగాణ -కల్వకుర్తి

యూటీఎఫ్ ఉమ్మడి జిల్లా వ్యవస్థాపక అధ్యక్షులు, సీపీఐ(ఎం) ఉమ్మడి జిల్లా కమిటీ సభ్యులు అమరజీవి దేశం వెంకట్ రెడ్డి 5వ వర్ధంతి సందర్భంగా తన స్వగ్రామం మార్చాలలో తమ కుటుంబ సభ్యులు పార్టీ సభ్యులు సానుభూతిపరులు ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు మాట్లాడుతూ వెంకట్ రెడ్డి ఉన్నత కుటుంబంలో పుట్టి గౌరవమైన గెజిటెడ్ హెడ్మాస్టర్ వృత్తిని పార్టీలో పని చేయటానికి ప్రజలకు నిస్వార్ధంగా సేవ చేయాలని ఉద్దేశంతో ఉద్యోగంలో ఉంటే తను ఎంచుకున్న మార్గం లక్ష్యం నెరవేరాలంటే ఉద్యోగం ఆటంకంగా ఉన్నదనే ఉద్దేశంతో ఉద్యోగానికి రాజీనామా చేశారని వారు గుర్తు చేశారు. నిరంతరం ప్రజలను చైతన్య పరుస్తూ మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా జెవివిలో ఉండి సైన్స్ ప్రచార కార్యక్రమాలు ఎన్నో చేశారని అన్నారు. సీపీఐ(ఎం) కార్యదర్శిగా అనేక భూ పోరాటాలు, వంగూరు మండలం, తలకొండపల్లి మండలంలో సీలింగ్ భూములు, గైరానుభూములు పేదలకు పంచే విధంగా ఉద్యమాలు చేశారని గుర్తు చేశారు. చౌదర్పల్లి, గట్టుపల్లి అనేక గ్రామాల్లో భూ పంపిణీ చేయించానన్నారు. సరైన అవకాశాలు లేక చదువుకు దూరం అయ్యే పరిస్థితిలో ఉన్నటువంటి అణగారిన కులాలకు చెందిన వారిని చేరదీసి గోరటి వెంకన్న లాంటి అనేకమంది దళిత విద్యార్థులను చదువుపట్ల మక్కువ పెరిగేలా ప్రోత్సహించి ఉన్నత వ్యక్తులుగా తీర్చిదిద్దటానికి కృషి చేశారని అన్నారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి స్తూపం వద్ద నివాళులర్పించారని అన్నారు. కార్యక్రమంలో ఆయన సతీమణి విజయలక్ష్మి, కూతుళ్ల సునీత, సుమలత, అల్లుళ్ళు సీపీఐ(ఎం) కల్వకుర్తి ఏరియా కమిటీ కార్యదర్శి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.ఆంజనేయులు, జిల్లా కమిటీ సభ్యులు ఏపీ మల్లయ్య, పరశురాములు, ఎంప్లాయిస్ వాయిస్ పత్రిక ఎడిటర్ కె.వెంకటేశ్వర్లు, సీపీఐ(ఎం) నాయకులు కిషోర్, కాజా పాషా, ప్రజానాట్య మండలి జిల్లా కన్వీనర్ జగన్, విజయ్, ఆమనగల్ ఏరియా కమిటీ కార్యదర్శి కానుగుల వెంకటయ్య, సీపీఐ(ఎం) తలకొండపల్లి మండల నాయకులు చెన్నయ్య, పెంటయ్య, పోచయ్య, సాయిలు, డీవైఎఫ్ఐ నాయకులు శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రారంభం



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు అనే సంకల్పంతో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి జూపల్లి కృష్ణారావుల నేతృత్వంలో పకడ్బందీగా అధికారులతో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శుక్రవారం కొల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని 11వ వార్డులో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను కౌన్సిలర్ బోరెల్లి కరుణ మహేష్ అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇల్లు లేని ప్రతినిరుపేద కుటుంబానికి ఇల్లు అందించడమే కాంగ్రెస్ లక్ష్యం అని పేదవాడి ఇంటి కల ఇందిరమ్మ రాజ్యంలోనే సాధ్యమన్నారు. అదేవిధంగా మంత్రి జూపల్లి కృష్ణారావు సహాయ సహకారాలతో కొల్లాపూర్ పట్టణంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని పట్టణ ప్రజలు అందుకు సహకరించాలని కౌన్సిలర్ వార్డు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రమేష్, చాంద్ పాషా, పుట్ట పాగ రవి, అంజి, బాలకిష్టి, పుట్ట పాగా కురుమయ్య, మాజీ సర్పంచ్ రాము, రవి, నల్లవెళ్లి కృష్ణయ్య, బాలయ్య, వార్డ్ ప్రజలున్నారు. అలాగే 15 వ వార్డులో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను వంగ రాజశేఖర్ గౌడ్ అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వంగ రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ ఇల్లు లేని ప్రతినిరుపేద కుటుంబానికి ఇల్లు అందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని పేదవాడి ఇంటి కల ఇందిరమ్మ రాజ్యంలోనే సాధ్యమని అన్నారు. అదేవిధంగా మంత్రి జూపల్లి కృష్ణారావు సహాయ సహకారాలతో కొల్లాపూర్ పట్టణంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని పట్టణ ప్రజలు అందుకు సహకరించాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

- ఇందిరమ్మ ఇళ్ల సర్వే త్వరగా పూర్తి చేయాలి : ఎంపీడీఓ



బిజినపల్లి : మండలంలోని పాలెం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాపకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో భాగంగా పాలెంలో నిర్వహిస్తున్న సర్వే తీరును ఎంపీడీవో కథలప్ప, ఏపీవో మల్లికార్జున్ గ్రామాన్ని సందర్శించి ఇందిరమ్మ ఇండ్ల సర్వేను ఇలాంటి తప్పులు లేకుండా గ్రామంలో ఉన్న నిరుపేదలకు న్యాయం జరిగే విధంగా సర్వే చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సందీప్, జూనియర్ అసిస్టెంట్ తరుణ్, కాంగ్రెస్ పార్టీ మండల మైనార్టీ జనరల్ సెక్రెటరీ సయ్యద్ ఖిజర్ పాల్గొన్నారు.

కరాటే పోటీలలో విద్యార్థులు సత్తాచాటాలి

- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



నవతెలంగాణ -కల్వకుర్తి

సీఎం కప్ కరాటే పోటీలలో ఈ ప్రాంత విద్యార్థులు సత్తాచాటాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో నిర్వహించిన తైక్వాండో జిల్లాస్థాయి కరాటే సెలక్షన్ పోటీల ను శుక్రవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రాథమిక దశ నుంచే చదువుతోపాటు క్రీడలపై దృష్టి సారిస్తే వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ముఖ్యంగా కరాటే నేర్చుకున్న వారికి ఆత్మస్థైర్యం అధికంగా ఉంటుందని అన్నారు. కరాటే పోటీలలో మంచి ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో రాణించాలని ఎమ్మెల్యే సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి ప్రత్యేకంగా దృష్టి సారించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో తైక్వాండో ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి బాబూలాల్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, పార్టీ నాయకులు సంజీవ్ యాదవ్, పర్వత్ రెడ్డి పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ మండల నూతన కార్యవర్గం ఎన్నిక



నవతెలంగాణ-కోడేరు

మండల టీఎస్ యూటీఎఫ్ కార్యవర్గాన్ని సమావేశపరిచి యూటీఎఫ్ జిల్లా కార్యదర్శులు శంకర్ నాయక్, మహేష్ బాబుల ఆధ్వర్యంలో కోడేరు మండల కేంద్రంలో నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులు ఎస్.పెద్ద వెంకటయ్య యూపీఎస్ మైలారం, అధ్యక్షులు వి.మహేష్ ఎస్ఏ జెడ్పిహెచ్ఎస్ రాజాపూర్, ప్రధాన కార్యదర్శి డి.నవీన్ కుమార్ పీఎస్ ఈకే తండా, ఉపాధ్యక్షులుగా ఏ.భాస్కర్ యూపీఎస్ నాగులపల్లి, ఉపాధ్యక్షులు (మహిళ) రాజేశ్వరి పీఎస్ జనుంపల్లి, కోశాధికారిగా జ్ఞానేంద్ర పీఎస్ వడ్డేవాడ, కార్యదర్శులు అశోక్ గౌడ్ పీఎస్ నర్సాయపల్లి, మల్లిఖార్జున్ ఎస్ఏ జెడ్పిహెచ్ఎస్ రాజాపూర్, చంద్రశేఖర్ పీఎస్ వైబి తాండ, నాగరాజు ఎస్ఏ జెడ్పిహెచ్ఎస్ నర్సాయపల్లి, శివకుమార్ యూపీఎస్ నాగులపల్లి, జ్యోతి పీఎస్ ఖానాపురం, అబ్బూరయ్య పీఎస్ మైలారం, జ్యోతి ఎస్ఏ జెడ్పిహెచ్ఎస్ ఎత్తం, కోడేరు మండల ఎఫ్‌డబ్ల్యూఎఫ్ కన్వీనర్‌గా ఎం.కృష్ణయ్య యూపీఎస్ తీగలపల్లి, వాయిస్ అఫ్ తెలంగాణ పత్రిక కన్వీనర్‌గా సుధాకర్ యూపీఎస్ జనంపల్లి ఎన్నికయ్యారు.

మాదిరి అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ



నవతెలంగాణ-బిజినేపల్లి

మండలంలోని నందివడ్డేమాన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాదిరి అసెంబ్లీ ఎన్నికలను నిర్వహించారు. ఈ మాదిరి ఎన్నికలను పూర్తిగా ఎన్నికల కమిషన్ నిబంధనలను అనుసరించి విద్యార్థులకు నామినేషన్ ప్రక్రియ నుంచి పోటీ చేసిన అభ్యర్థుల ప్రచారం ఎన్నిక గుర్తులపై అవగాహన ఓటింగ్ ప్రక్రియ ఫలితాల లెక్కింపు ప్రక్రియ నిర్వహించి విద్యార్థులకు సంపూర్ణ అవగాహన కల్పించారు. విద్యార్థులకు ఓటుకు చాలా ప్రాధాన్యత ఉందని ఓటు విలువ ప్రజా స్వామ్యంలో చాలా విలువైనదని తెలిపారు. విద్యార్థులు రిటర్నింగ్ ఆఫీసర్‌గా ప్రిసైడింగ్ ఆఫీసర్‌గా విధులు ఉత్సాహంగా నిర్వహించారు. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు కృష్ణ కుమార్, హుస్సేన్ ఆధ్వర్యంలో మాదిరి ఎన్నికలు నిర్వహించారు. విద్యార్థులను ప్రధానోపాధ్యాయుడు హనుమంత్ రెడ్డి, ఉపాధ్యాయులు చంద్రమోహన్ రెడ్డి, వెంకట్‌స్వామి, లక్ష్మీపతి, పరమేశ్వర, ప్రసాద్ అభినందించారు.

లట్టుపల్లి బీసీ కమిటీ ఏకగ్రీవ ఎంపిక

నవతెలంగాణ-బిజినేపల్లి

మండల పరిధిలోని లట్టుపల్లి గ్రామంలో శుక్రవారం బిజినపల్లి మండల జ్యోతిరావు పూలే చైతన్య కమిటీ లట్టుపల్లి కుల సంఘాల సమక్షంలో బీసీ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షులుగా శ్రీనివాసులు, ఉపాధ్యక్షులుగా రాజేందర్ గౌడ్, శివయ్య, రవి, ప్రధాన కార్యదర్శిగా గుజ్జుల కృష్ణయ్య, కోశాధికారిగా వెంకటస్వామి, సహాయ కార్యదర్శిగా బాబు, మహేష్, శివ, శేఖర్ గౌడ్, జలంధర్ చారి, గౌరవ సలహాదారులుగా వెంకటయ్య, రాజా చారి, శ్రీను, నాగేందర్ ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. బీసీల ఐక్యతకు బీసీల అభివృద్ధికి తోడ్పాటు అవుతామని నూతన కమిటీ అన్నారు. కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

క్రీడలకు పుట్టినిల్లు ధన్వాడ

- జిల్లా క్రీడా యువజన శాఖ అధికారి శెట్టి వెంకటేష్



నవతెలంగాణ - ధన్వాడ

క్రీడలకు పుట్టినిల్లు ధన్వాడ అని జిల్లా క్రీడా యువజన శాఖ అధికారి శెట్టి వెంకటేష్ అన్నారు. శుక్రవారం ధన్వాడ మండల కేంద్రంలో సీఎం కప్ 20 24 జిల్లాస్థాయి పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడుతూ గ్రామం నుంచి వివిధ క్రీడాంశాలలో ఎంతోమంది క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించారన్నారు. నెట్ బాల్ కుస్తీ క్రీడలో ప్రావీణ్యం ఉందని అన్నారు. జిల్లా స్థాయి సీఎం కప్ పోటీలలో 1)నెట్ బాల్ 2)బాస్కెట్బాల్ 3)ఫుట్బాల్4) కుస్తీ 4)చెస్ పోటీలలో జిల్లాకు సంబంధించిన 250 మంది క్రీడాకారులు పాల్గొన్నట్లు నిర్వాహకులు డా. రామ్మోహన్ గౌడ్ తెలిపారు. ఈ క్రీడల్లో నిష్ణాతులైన క్రీడాకారులు ఎంపిక చేసి త్వరలో రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో జరిగే రాష్ట్ర స్థాయి సీఎం కప్ పోటీలలో నారాయణపేట్ జిల్లా తరపున పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా ఎంఈఓ గాయత్రి, గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ అబ్దుల్ ముజీబ్ , అథ్లెటిక్స్ కార్యదర్శి రమణ , రెజ్లింగ్ కార్యదర్శి రవి, హెడ్మాస్టర్ నరసింహ చారి , మండల అధ్యక్షుడు సెక్రెటరీ నరసింహారెడ్డి, పీఈటీలు, పీడీలు తదితరులు పాల్గొన్నారు.

విజేతలు వీరే ..

వివిధ విభాగాలలో ధన్వాడ మండలానికి మొదటి బహుమతి గుండుమల్ మండలానికి, రెండో బహుమతి మహిళల విభాగంలో గుండుమల్ మొదటి బహుమతి , ధన్వాడ రెండో బహుమతి , ఫుట్బాల్ పురుషుల విభాగంలో ధన్వాడ మొదటి బహుమతి , మద్దూర్ రెండో బహుమతి , మహిళల విభాగంలో నారాయణపేటకు మొదటి బహుమతి దక్కింది.

అక్రమ అరెస్టులను ఖండించండి

- సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి కె. కాశీనాథ్

నవతెలంగాణ - నారాయణపేట



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అక్రమంగా అరెస్టు చేసిన ఆటో కార్మికులను వెంటనే విడుదల చేయాలని సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి కే.కాశీనాథ్, టీయూసీఐ కార్మిక సంఘం నాయకులు శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆటో కార్మికులకు సంవత్సరానికి రు.12 వేలు జీవన భృతి ఇస్తామని హామీ ఇచ్చిందని, అధికారం వచ్చి సంవత్సరం పూర్తి అవుతున్న ఆటో కార్మికులను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రకటించిన తర్వాత చాలామంది మహిళలు ఆటోలు ఎక్కకుండా బస్సు ప్రయాణం చేస్తున్నారని పేర్కొన్నారు. దీంతో ఆటో కార్మికులకు ఉపాధి చాలా ఇబ్బందికరంగా మారిందన్నారు. రోజువారీగా ఫైనాన్స్ లు కట్టడం చాలా ఇబ్బందిగా మారిందని అన్నారు. ఆటో వర్కర్లకు ప్రత్యామ్నాయ ఉపాధిని రాష్ట్ర ప్రభుత్వం సూచించాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తున్న ఆటో యూనియన్ నాయకులను నారాయణపేట జిల్లా పోలీసులు జిల్లా వ్యాప్తంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషనులకు తరలించారు. దీనిని సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్, టీయూసీఐలు తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో వర్కర్స్ కు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ప్రమాద బీమా, హెల్త్ ఇన్సూరెన్స్ లను ఆటో కార్మికులకు వర్తింప చేయాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

రోడ్డు నిబంధనలు పాటించాలి : ఏఎస్ఐ

నవ తెలంగాణ - మరికల్

వాహనదారులు విధిగా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని ఏఎస్ఐ మసూద్ సూచించారు. శుక్రవారం మరికల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మరికల్ సబ్ స్టేషన్ 167 జాతీయ రహదారిపై ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. అనుమానిత వ్యక్తులను ఫింగర్ ప్రింట్స్ డివైస్తో తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఎస్ఐ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని, మితిమీరిన వేగంతో వాహనాలు నడపరాదని, మద్యం సేవించి వివాహనాలు నడపరాదని అన్నారు. మైనర్లకు డ్రైవింగ్ చేయరాదని చిన్నపిల్లలకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వరాదని సూచించారు. వాహనాలకు తప్పనిసరిగా నెంబర్ ప్లేట్లు ఉండాలని, నెంబర్ ప్లేట్లు లేకపోతే వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందన్నారు. వాహనాలు నడపేటప్పుడు మొబైల్ మాట్లాడకూడదని పలు సూచనలు చేశారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించి సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని ఈ సందర్భంగా ఏఎస్ఐ సూచించారు.

మద్యం సేవించి వాహనాలు నడపరాదు

- ఏఎస్ఐ ఆంజనేయులు



నవ తెలంగాణ - నారాయణపేట

ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు.. జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ దగ్గర నారాయణపేట పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ ఆంజనేయులు మాట్లాడుతూ వాహనదారులు మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని కార్ల అద్దాలకు బ్లాక్ ఫిలిం ఉపయోగించ రాదని ఎవరైన కార్ అద్దాలకు బ్లాక్ ఫిలిం ఉపయోగిస్తే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని వాహనదారులకు సూచించారు. వాహనదారులు విధిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలన్నారు. అత్యవసర సమయంలో డయల్ 100 కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.కార్యక్రమంలో ట్రైనీ ఎస్సై రేవతి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సమిష్టిగా హక్కులను కాపాడుకుందాం

- టీఎన్జీవోస్ కేంద్ర సంఘ అధ్యక్షులు మారం జగదీశ్వర్



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

తెలంగాణ నాన్ గెజిటెడ్ జోగులాంబ గద్వాల జిల్లా శాఖ మీటింగ్ హాల్ ప్రారంభోత్సవం కేంద్ర సంఘ అధ్యక్షులు మారం జగదీశ్వర్ ప్రారంభించారు. అనంతరం టీఎన్జీవో భవనం ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో టీఎన్జీవోస్ జోగులాంబ జిల్లా అధ్యక్షుడు నాగర్జున గౌడ్ సభకు అధ్యక్షత వహించారు . ఈ సభలో కేంద్ర సంఘ అధ్యక్షులు మారం జగదీశ్వర్ మాట్లాడుతూ జోగు లాంబ గద్వాల జిల్లా టీఎన్జీఎస్ శాఖ ప్రత్యేక సంతరించుకుందని వివిధ జిల్లాల్లో ప్రభుత్వ స్థలాలలో సంఘ భవనాలు ఉంటే ఇక్కడ మాత్రం సభ్యుల సొంత డబ్బుతో కొనుగోలు చేసి సొంత భవనం నిర్మించడం గత నాయకులు ముందు చూపు నిదర్శనమని అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా ఉద్యమాల గడ్డ అని ఎందరో అమరవీరులను కన్న భూమిని ఈ గడ్డకు ఘనమైన చరిత్ర ఉందని ఈ జిల్లా నాయకత్వం సభ్యుల సమస్యలు వెనువెంటనే మా దృష్టికి తీసుకొస్తుందని పరిష్కారం అయ్యేంతవరకు కేంద్ర సంఘంపై ఒత్తిడీ తెస్తుందని మంచి నాయకత్వం కలిగిన నాయకులు మీకు ఉన్నారని అన్నారు . ఉద్యోగుల సమస్యలు సాధించాలంటే మనం అందరం సమిష్టిగా సాధించాలని అన్నారు. టీఎన్జీఎస్ జోగులాంబ జిల్లా అధ్యక్షుడు నాగార్జున గౌడ్ , టీఎన్జీవో జిల్లా కార్యదర్శి బీజాపూర్ ఆనంద్ మాట్లాడారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీవో కేంద్ర అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు సత్యనారాయణ గౌడ్ టీఎన్జీవోస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ వనపర్తి జిల్లా అధ్యక్షులు అశోక్ మెదక్ జిల్లా అధ్యక్షులు నరేందర్ టీఎన్జీవోస్ రాష్ట్ర కార్యదర్శి, భీమన్న గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు రైముద్దీన్ అసోసియేట్ అధ్యక్షుడు వెంకట రాజారెడ్డి టీఎన్జీవో జోగులాంబ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు నాగేష్ జిల్లా కోశాధికారి విష్ణు టీఎన్జీవోస్ జిల్లా నాయకులు లోకరాజు రామకృష్ణారావు జయరాములు వెంకటేశ్వర రెడ్డి సుధీర్ గౌడ్ బైరెడ్డి సుధాకర్ జగన్ రమేష్ ప్రమీల సుధారాణి భద్రుని సా బేగం ఇంజనీర్స్ అసోసియేషన్ నాయకులు వెంకట్రాంరెడ్డి బాలాజీ బాబు రిటైర్డ్ ఉద్యోగ సంఘ నాయకులు చక్రధర్ రాజ వర్ధన్ రెడ్డి వర్క్ చార్జి ఉద్యోగులు, వివిధ శాఖల సంఘ నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ రాజ్యాంగం గురించి తెలుసుకోవాలి

- అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సురేష్



నవతెలంగాణ - నారాయణపేట

ప్రతి ఒక్కరూ రాజ్యాంగం గురించి తెలుసుకోవాలని అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సురేష్ అన్నారు. శుక్రవారం నారాయణపేట జిల్లా న్యాయ సేవా సంస్థ లీగల్ సర్వీసెస్ సంస్థ ఆధ్వర్యంలో శ్యాసన్ పల్లి గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ఆయన హాజరై మాట్లాడుతూ హక్కుల పట్ల భంగం కలగకుండా చూసుకోవాలన్నారు. వరకట్న నిషేధం చట్టం 1961 గురించి వివరించారు. చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ లక్ష్మి పతి గౌడ్ మాటాడుతూ ఎస్సీ, ఎస్టీ ,బీసీ మూడు లక్షల ఆదాయం ఉన్నవారు ఉచిత న్యాయ సహాయం పొందవచ్చని తెలిపారు. మీ యొక్క సమస్యలకు 15100 కు ఫోన్ చేయడం వలన మీ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భాను ప్రకాష్, కానిస్టేబుల్, పర లీగల్ వాలంటీర్స్, సుధాకర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను బర్తరఫ్ చేయాలి

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్

నవతెలంగాణ - నారాయణపేట

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్‌ను అవమానపరిచే పద్ధతిలో పార్లమెంట్లో మాట్లాడిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా ను వెంటనే బర్తరఫ్ చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ డిమాండ్ చేశారు. సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, ఎస్ఎఫ్ఐ తదితర సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ప్ల కార్డులతో నిరసన తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు హాజరై మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి ఉన్నతమైన, అతి పెద్ద రాజ్యాంగము భారతదేశానికి అందించిన డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ పేరును ప్రతిపక్షాలు ఉచ్ఛరిస్తే కేంద్ర హోంమంత్రి అమిత్ షా సహించలేక పోతున్నారని, అంబేద్కర్ పేరు విని సహనం కోల్పోతున్నారని, అందుకే అంబేద్కర్ పేరుకు బదులు దేవుని పేరు జపిస్తే బాగుంటుందని అంటున్నారని అన్నారు. బీజేపీ నాయకత్వంలోని ఎన్డీఏ పాలనలో భారత రాజ్యాంగానికి లౌకిక ప్రజాస్వామ్యానికి ముప్పు ఉందన్నారు. భారత రాజ్యాంగాన్ని మారుస్తూ అసమానతలతో కూడుకున్న మను ధర్మశాస్త్ర సమానుతలతో కూడుకున్న మను ధర్మ శాస్త్రాన్ని పున ప్రతిష్ఠించాలని ప్రయత్నం జరుగుతున్నదని విమర్శించారు. అలాగే నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల కేంద్రం అంబేద్కర్ చౌరస్తాలో ప్రజాసంఘాలు, దళిత సంఘాల ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో ఆయన హాజరై మాట్లాడారు. ఆయా కార్యక్రమాలలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు జీ.వెంకట్రామరెడ్డి, బాల్ రామ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బాలప్ప, గోపాల్ , రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్ ,గుండెగారి దస్తప్ప, మహేష్ కుమార్ గౌడ్ ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు పవన్ , భాను, సీఐటీయూ దామరగిద్ద మండల కార్యదర్శి జోషి, అంబేద్కర్ సంఘం నాయకులు ఆనంద్, వెంకటప్ప, హన్మంతు, అభిలాష్ పాల్గొన్నారు.





సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్

నవ తెలంగాణ - నారాయణపేట

జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్కు దగ్గర నిర్వహిస్తున్న సర్వ శిక్ష ఉద్యోగుల సమ్మె శిబిరానికి సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ శుక్రవారం హాజరై మద్దతు తెలిపి ప్రసంగించారు. సర్వ శిక్ష ఉద్యోగుల యొక్క న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం అన్యాయమని విమర్శించారు. ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్ల కోసం పట్టుదలతో ప్రభుత్వం పై పోరాడాలని అందుకు సీఐటీయూ సంపూర్ణ మద్దతు ఇస్తుందని అన్నారు. అతి తక్కువ వేతనంతో సేవలందిస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం దారుణమని విమర్శించారు. తక్షణమే సమగ్ర శిక్ష ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేసి వారిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షులు జీ.వెంకట్రామరెడ్డి , జిల్లా కార్యదర్శి బాల్ రామ్ , తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్, గుండెగారి దస్తప్ప, ఎస్ఎఫ్ఐ నాయకులు పవన్, భాను తదితరులు మద్దతు తెలిపిమాట్లాడారు.



ర్యాగింగ్ కు పాల్పడితే కఠిన చర్యలు : షీ టీమ్ పోలీసులు



నవతెలంగాణ - నారాయణపేట

ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు.. జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం విద్యార్థులకు ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, డ్రగ్స్, గంజాయి, ట్రాఫిక్ చట్టాలు, సెల్ ఫోన్ వినియోగం వల్ల ఏర్పడే అనర్థాలు, పోటీ పరీక్షలపై, లీడర్షిప్ లక్షణాలు, సైబర్ నేరాలు, బాల్య వివాహాలు తదితర విషయాలపై విద్యార్థులకు షీ టీం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీమ్ పోలీసులు బాలరాజు, చెన్నయ్యలు మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తిత్వం, మంచి భవిష్యత్తు కోసం బాగా చదువుకొని ఉన్నత ఉద్యోగాలు సాధించాలని అన్నారు. కాలేజీల్లో ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ వల్ల విద్యార్థులు భయంతో సూసైడ్ చేసుకునే అవకాశాలుంటాయని, అలాంటి వాటికి దూరంగా ఉండాలని, వాటి వల్ల చాలా మంది విద్యార్థులు చదువులు మధ్యలో ఆపేయడం జరుగుతుందని అన్నారు. ఎవరైనా ర్యాగింగ్ కు పాల్పడితే పేట షీ టీం సెల్ నంబర్ 8712670398 పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. చదువుపై శ్రద్ధ కనబరిచి తమ నైపుణ్యాలను పెంపొందించుకొని ఉన్నతంగా ఎదగాలని, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకు రావాలని కోరారు. విద్యార్థులు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలంటే ప్రతిరోజు గేమ్స్ ఆడాలని ఏదో ఒక గేమ్ పై మక్కువ చూపాలని, క్రీడలు ఆడడం వల్ల లీడర్షిప్ లక్షణాలు పెంపొందుతాయన్నారు. ప్రతి ఒక్కరూ లీడర్షిప్ లక్షణాలు కలిగి ఉండాలని సూచించారు. పోటీ పరీక్షలకు ఇప్పటి నుంచే దృష్టి పెట్టి బాగా చదువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ పోలీసులు, లెక్చరర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌కు వినతి

నవతెలంగాణ - మక్తల్

తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో రేపు జరిగే ధర్నాలో మున్సిపల్ కార్మికులు పాల్గొంటారని మున్సిపల్ జూనియర్ అసిస్టెంట్‌కు డిమాండ్స్‌పై మున్సిపల్ కమిషనర్‌కు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి సీఐటీయూ జిల్లా కార్యదర్శి గోవింద్ రాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్పొరేషన్‌లు, మున్సిపాలిటీలో దాదాపు 65 వేల మంది కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఎన్ ఎం ఆర్ ఫిక్స్ పే తదితర పద్ధతుల్లో ఉద్యోగులు, కార్మికులు పనిచేస్తు న్నారన్నారు. సంవత్సరాల తరబడి విధులు నిర్వహి స్తున్న పర్మినెంట్, కనీస వేతనం అమలు కావడం లేదన్నారు. అర్హత కలిగిన వారికి ప్రమోషన్లు ఇవ్వడం లేదని, నెలల తరబడి మున్సిపాలిటీలో వేతనాలు చెల్లించడం లేదని, కార్మికులకు ఎలాంటి రక్షణ సదుపాయాలు కల్పించక పోవడంతో పనిచేసే క్రమంలో ప్రమాదలు జరిగి అనేక మంది మరణి స్తున్నారు. అలాంటి వారికి ప్రభుత్వం ఎలాంటి నష్ట పరిహారం అందించడం లేదన్నారు. రాష్ట్రంలో మున్సిపల్ కాంట్రాక్టర్, అవుట్సోర్సింగ్ ఉద్యోగులు, కార్మికులకు పీఆర్సీలలో నిర్ణయించిన మినిమం బేసిక్– పే కనీస వేతనంగా చెల్లిస్తున్న అనవాయితీ ఉందని, కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రేపు జరిగే మున్సిపల్ మహాధర్నాలో అధిక సంఖ్యలో మక్తల్ మున్సిపల్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ జిల్లా నాయకులు కరీమ్ కృష్ణ, తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ మక్తల్ మున్సిపల్ అధ్యక్షులు సయ్యద్ జాకీర్ హుస్సేన్, టీ. మూర్తి, వెంకటగిరి, మారెప్ప, జీ. నారాయణ తదితరులు పాల్గొన్నారు.



ఎస్ఎస్ ఉద్యోగుల సమ్మెతో చదువులకు ఆటంకం

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరహరి

నవతెలంగాణ - నారాయణపేట

ఎస్ఎస్ ఉద్యోగుల సమ్మెతో విద్యార్థులు చదువులకు దూరమవుతున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరహరి అన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శుక్రవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల ఎదుట ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరహరి ఆధ్వర్యంలో విద్యార్థులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నరహరి మాట్లాడుతూ కేజీబీవీ పాఠశాల దగ్గర ఉన్న టీచర్లు, పోలీసులు పాఠశాల లోపలికి అనుమతి ఇవ్వకపోవడంతో గేటు బయట కూర్చొని నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరహరి మాట్లాడుతూ కేజీబీవీ గురుకుల పాఠశాల విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని విద్యార్థులకు బోధన అందడం లేదని అన్నారు. గత 10 రోజులుగా సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కారణంగా విద్యార్థులు విద్యాకు దూరమయ్యారన్నారు. ఎస్ ఎస్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించి వారిని రెగ్యులరైజ్ చేయాలని, వారికి పే స్కేల్ వేతనం పెంచాలని, జీవిత బీమా అందించాలని పలు డిమాండ్ల పైన వారు సమ్మె చేస్తున్న సందర్భంలో కేజీబీవీ గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయులు విధులకు హాజరు కాకపోవడం వలన విద్యార్థులకు చదువు అందని ద్రాక్షగా మారింది. ఈ క్రమంలో సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులకు మరియు రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి విద్యార్థులు నలిగిపోతున్నారు. 10 వ తరగతి విద్యార్థులకు యాన్యువల్ ఎగ్జామ్ టైం టేబుల్ కూడా వచ్చింది. కానీ విద్యార్థులకు పూర్తిగా సబ్జెక్టు కంప్లీట్ కాలేదు. విద్యార్థులు చాలా సత మత మవుతున్న పరిస్థితుల్ని తక్షణమే విద్యార్థులకు, కేజీబీవీ లో బోధన చేస్తున్నటువంటి టీచర్లకు న్యాయం కల్పించాలని కోరారు. లేనియెడల ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పవన్ కుమార్, జిల్లా నాయకులు భాను ప్రసాద్, నాయకులు శ్రీహరి, వెంకటేశు, నవీన్, రాజు, రాజ వర్ధన్, వీరితోపాటు ఎస్ఎఫ్ఐ నాయకులు 20 మంది పాల్గొన్నారు.





తహసీల్దార్‌కు ఘన సన్మానం

నవ తెలంగాణ - ఊట్కూర్

తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ నారాయణపేట జిల్లా అధ్యక్షులుగా ఊట్కూర్ తహసీల్దార్ చింతా రవి ఎన్నికైన సందర్భంగా శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ చింతారవిని శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మా ట్లాడుతూ తహసీల్దార్ చింతారవి ఇంకా ఉన్నత పదవులు స్వీకరించి ప్రజలకు ఎప్పుడూ సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సూర్య ప్రకాశ్ రెడ్డి, హాజమ్మ , సామాజిక కార్యకర్త నారాయణ తదితరులు పాల్గొన్నారు.

మల్లికార్జునస్వామి ఆలయ నిర్మాణానికి కృషి

- రాజ్‌కుమార్‌రెడ్డి



నవ తెలంగాణ - ధన్వాడ

మల్లికార్జున స్వామి దేవాలయ నిర్మాణానికి తమవంతు కృషి చేస్తామని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ కె.రాజ్ కుమార్ రెడ్డి అన్నారు. నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం కందన్ పల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న మల్లికార్జున స్వామి దేవాలయాన్ని రాజ్‌కుమార్ రెడ్డి.. ఫౌండేషన్ సభ్యులు, గ్రామస్తులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మల్లికార్జున స్వామి దేవాలయ నిర్మాణానికి తమవంతు సహాయ సహకారాలను అందిస్తామని హామీనిచ్చారు. దాసరి కొండప్పకు లక్ష రూపాయల విరాళం, బాపనపల్లిలో నిర్మిస్తున్న శివాలయానికి శ్లాబ్ నిర్మాణం తదితర అభివృద్ధి కార్యక్రమాలకు తమ ఫౌండేషన్ తరపున సహాయాన్ని అందించామని తెలిపారు. పేద విద్యార్థులకు లాప్ టాపులు, నోటు పుస్తకాలు, దివ్యాంగులకు సహాయ, సహకారాలు, క్రీడాకారులకు యూనిఫాములను అందజేసినట్లు పేర్కొన్నారు. తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని తెలిపారు. ఫౌండేషన్ చైర్మన్ రాజ్ కుమార్ రెడ్డిని దేవాలయ నిర్వాహకులు, గ్రామస్తులు శాలువాతో ఘనంగా సత్కరించారు. అంతకుముందు గ్రామ పురవీధుల నుంచి ఫౌండేషన్ చైర్మన్ రాజ్ కుమార్ రెడ్డికి డప్పు వాయిద్యాలు, మేళతాళాల నడుమ ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో దేవాలయ నిర్వాహకులు రాజు, లాలప్ప, కొష్టప్ప, నరేందర్, భోంషప్ప, ఫౌండేషన్ సభ్యులు తిప్పన్న, బాలాజీ, గోపాల్, సుదర్శన్ రెడ్డి, వెంకటేష్, శివరాజ్, శ్రీనివాస్, నర్సింహ, సంతోష్, మధుసూదన్ రెడ్డి, అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

పెద్దపోర్లలో అయ్యప్ప మహాపూజ

నవ తెలంగాణ - ఊట్కూర్

మండలంలోని పెద్ద పోర్ల గ్రామంలో శుక్రవారం అయ్యప్ప మహా పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.గురుస్వాములు ఎం.భగవంతు రఘువీర్ నరసింహులు తదితరుల గురుస్వాముల ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకాలు అర్చనలు నిర్వహించారు.గ్రామంలోని బీరప్ప దేవాలయం నుంచి పూర్ణ పుష్కల కలశ ఊరేగింపులు నిర్వహించారు. భక్తులు హారతులతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, భక్తులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

కక్ష సాధింపులో భాగంగానే.. కేటీఆర్‌పై కేసు నమోదు

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ కురువ విజయ్ కుమార్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



కేటీఆర్ పై అక్రమంగా కేసు నమోదు చేయించి ముఖ్యమంత్రి దిగజారుడు రాజకీయం మొదలు పెట్టాడనీ బీఆర్ ఎస్ రాష్ట్ర నాయకుడు డా.కురువ విజయ్‌కుమార్ అన్నారు. అంతర్జాతీయంగా జరిగిన బిడ్డింగ్‌లో నిర్వాహకులను ఒప్పించి ఫార్ములా ఈ ఈ వెంట్ ను తెలంగాణ కి తెచ్చి మరోమారు హైద్రాబాద్ వైపు ప్రపంచం చూసేలా కేటీఆర్ చేశారన్నారు.ఫెడరేషన్ ఇంటర్నేషనల్ ఆటో ప్రమోటర్, తెలంగాణ ప్రభుత్వానికి ఈ సంస్థకు మధ్య నాలుగేళ్ళ ఒప్పందం జరిగిందని, మొదటి రేసు నిర్వహణలో ప్రమోటర్ గ్రీన్ కో కు లాస్ వచ్చింది అని తప్పుకుందన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇంట్లో జరిగిన ఈడీ దాడులను బయటకు రాకుండా హైద్రాబాద్ కోహినూర్ హోటల్ లో పొంగులేటి అదానీ ల రహస్య చీకటి భేటీని బయట పెట్టిన నాయకుడు కేటీఆర్ అన్నారు. నల్లగొండ జిల్లాలో అదానీ సిమెంట్ కంపెనీకి అడ్డగోలుగా భూములు అప్పగించి, రాయదుర్గంలో వందలకోట్ల విలువైన ప్రభుత్వభూములను అప్పగించిన రేవంత్ రెడ్డి అదానీ బంధాన్ని దేశం ముందు పెట్టి తెలంగాణ ప్రభుత్వానికి అదానీ ఇచ్చిన 100 కోట్ల విరాళాన్ని వెనక్కు ప్రభుత్వమే పంపే విదంగా పోరాడిన నాయకుడు కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎప్పటికప్పుడు ఎండగడుతూ వస్తున్న కేటీఆర్ మీద కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కూడా బలుక్కొని అక్రమంగా ఫార్ములా ఈ రేసులో ఏదో అవినీతి జరిగిందని కుట్ర పూరితంగా వ్యవహరిస్తూ ఏసీబీ కేసులు పెట్టి కేటీఆర్ గొంతు నొక్కాలని చూస్తే అది జరిగే పని కాదని కచ్చితంగా అవినీతి, అక్రమ కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం కొనసాగుతుందన్నారు.

నవతెలంగాణ

5

జోగులాంబ-గద్వాల

శనివారం | డిసెంబర్ 21, 2024 | www.navatelangana.com

సర్వ శిక్ష అభియాన్ .. ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

• ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ పోగుల రాజేష్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులను ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ పోగుల రాజేష్ డిమాండ్ చేశారు. 11 రోజుల నుండి దీక్ష చేస్తున్న సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగస్తుల దీక్ష శిబిరానికి పోగుల రాజేష్ మాదిగ , ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్, జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు చేరుకొని మద్దతు తెలిపి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ పోగుల రాజేష్ మాదిగ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడక ముందు ఎన్నికలలో సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగస్తులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగస్తులను రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇచ్చి నేటికీ పట్టించుకోకపోవడం బాధాకరమని అన్నారు. ఇకపై సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగస్తులు ఏ కార్యక్రమంకు పిలుపునిచ్చిన జోగులాంబ గద్వాల జిల్లా ఎమ్మార్పీఎస్ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు అంజనేయులు మాదిగ చరణ్ మాదిగ, చింతరేవుల ఆంజనేయులు, రాములు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న డీపీఎల్ సీజన్ -3

• మ్యాన్ ఆప్ ది మ్యాచ్ ట్రోఫీలు అందించిన జిల్లా కాంగ్రెస్ యువజన నాయకులు

నవతెలంగాణ - ధరూర్



జోగులాంబ గద్వాల జిల్లా మండల కేంద్రంలోని గాంధ్ల వీరప్ప స్టేడియంలో నిర్వహించిన డీపీఎల్ సిజన్ - 3 క్రికెట్ టోర్నమెంట్లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ట్రోఫీలను జిల్లా కాంగ్రెస్ యువజన జిల్లా వైస్ ప్రెసిడెంట్ పురు షోత్తం రెడ్డి, తాలూకా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ ధరూర్ రవి చేతుల మీదుగా శుక్రవారం అందజేశారు. అంతకుముందు ధరూర్ మండల వైస్ చైర్మన్ సుదర్శన్ రెడ్డి టాస్ వేసి పోటీలను ప్రారంభించారు.. క్రీడాకారులను వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి పరిచయం చేసుకొని టోర్నీని ప్రారంభించారు. ఏ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు న్యాయ పూర్వకంగా ఆటను ఆడాలని కోరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో క్రీడా కారులను ప్రోత్సహి ంచలేదని, కాంగ్రెస్ ప్రభుత్వంలో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు నిరం త రం కృషి చేస్తుందని తెలిపారు.

మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన తహసీల్దార్



నవతెలంగాణ - మల్దకల్

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తహసీల్దార్ జుబేర్ మొహియుద్దీన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం అమలు తీరును, మెనూ అమలు తీరును, స్టాక్ పాయింట్‌ను , కూరగాయలు, దినుసులు, నూనెలు, మసాలాపొడిల తయారీ గడువు తేదీలను పరిశీలించారు. వంట చేసే విధానంను, హ్యాండ్ వాష్ ఏరియా , టాయిలెట్‌ల నిర్వహణను పరిశీలించారు. ఎండీఎం బియ్యం స్టాక్ రిజిష్టర్, ఫుడ్ సేఫ్టీ కమిటీ రిజిష్టర్, ఫుడ్ టేస్ట్ రిజిష్టర్‌లను పరిశీలించారు. అనంతరం భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు , ఎంఈఓ జీ.సురేష్, ఉపాధ్యాయులు రాజేశ్వర్ రెడ్డి, జాకీర్ హుస్సేన్ ,నాగేశ్వర రావు బలరాం ,మంజుల భాయి, ఎం డీ ఎం ఇన్‌చార్జి ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులు గైర్హాజరు కాకుండా చూడాలి

• ఎం ఈ ఓ సురేష్



నవతెలంగాణ - మల్దకల్

మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు స్థానికంగా డ్రాప్ అవుట్ , దీర్ఘకాలికంగా గైర్హాజరైన విద్యార్థుల ఇండ్లను శుక్రవారం సందర్శించారు.విద్యార్థులు తిరుమలేష్ , భరత్, జగన్ తదితర విద్యార్థుల ఇళ్లకు వెళ్లి , విద్యార్థుల గైర్హాజరుకు కారణాలను అడిగి తెలుసు కున్నారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా చూడాలని, తల్లిదండ్రులను కోరారు. విద్యార్థులను బాల కార్మికులుగా మారిస్తే శిక్షార్హులు అవుతారన్నారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జీ సురేష్ , తరగతి ఉపాధ్యాయుడునాగేశ్వరరావు,రాజేశ్వర్‌రెడ్డి,భాస్కర్,జాకీర్‌హుస్సేన్ పాల్గొన్నారు.

వివాహ, శుభకార్యాలలో ఎమ్మెల్యే సతీమణి



నవతెలంగాణ - ధరూర్

గద్వాల నియోజకవర్గంలోని గద్వాల పట్టణం, వివిధ మండలాల పరిధిలోని గ్రామాలలో వివాహ , నిశ్చితార్థ వేడుకలలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ సతీమణి బండ్ల జ్యోతి పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపి అక్షంతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాల్లో ఉమ్మడి జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, మాజీ చైర్మన్ గడ్డం కృష్ణారెడ్డి,నాయకులు రమేష్ నాయుడు, శ్రీనివాస్ రెడ్డి, కురుమన్న, బంగి సుదర్శన్, రంగ స్వామి, నరేందర్ రెడ్డి,ప్రవీణ్‌కుమార్ మహిళా నాయకులు రాధారెడ్డి, మధుమతి పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు..

ధరూర్ మండలంలోని కోతులగిద్ద గ్రామంలో శుక్రవారం జరిగిన వివాహ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జాంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, పటేల్ ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొని నూతన దంపతులపై అక్షింతలు వేసి ఆశీర్వదించారు. నిండునూరేళ్లు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రామన్న భౌతికకాయానికి నివాళి

నవతెలంగాణ - గట్టు

మండలంలోని బోయిలగూడెం గ్రామానికి చెందిన గుడియాల రామన్న అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందాడు.. ఈ విషయం తెలుసుకున్న జోగులాంబ గద్వాల జిల్లా బీఆర్ఎస్ నాయకులు ఆయన స్వగృహానికి చేరుకొని ఆయన భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు బాసు హనుమంతు నాయుడు తదితరులు పాల్గొన్నారు.



వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవ తెలంగాణ - అలంపూర్



అలంపూరు మండల పరిధిలోని ర్యాలంపాడు గ్రామంలో ఐకెపి మహిళా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ప్రభుత్వ మద్దతు ధర ఏ గ్రేడ్ వరి ధాన్యం క్వింటాలుకు రూ.2,320లు, సాధారణ రకం క్వింటాల్ ధర రూ.23వేల ప్రకారం కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. మద్దతు ధరకు అదనంగా ప్రతి క్వింటాల్‌కు రూ.500లు బోనస్‌గా ఇవ్వనున్నట్లు ఏఈఓ నవీన్ కుమార్ తెలిపారు. రైతులు నిబంధనల మేరకు ధాన్యమును కేంద్రానికి తీసుకొని వివరించారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ గ్రామ సంఘం అధ్యక్షురాలు భూలక్ష్మి దేవి, ఉప అధ్యక్షురాలు దేవ కర్ణ, కోశాధికారి భాను బీ, మహిళా సంఘాల అధ్యక్షురాల్లు, సెంటర్ ఇంచార్జ్ రజియా బీ, ఆపరేటర్ రామేశ్వరి, గ్రామ రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పార్లమెంట్ నుంచి అమిత్‌షాను బహిష్కరించాలి

• సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వెంకటస్వామి

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

భారత పార్లమెంటులో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసి చట్టబద్ధ పదవులకు విలువ లేకుండా చేసిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాను తక్షణమే పార్లమెంట్ నుంచి బహిష్క రించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి డిమాండ్ చేశారు. అంబేద్కర్‌పై అమిత్ షా వ్యాఖ్యలను వ్యతిరేకిస్తూ శుక్రవారం జిల్లా కేంద్రంలోని వైఎస్సార్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం 75 వ వార్షికోత్సవం పై రాజ్యసభలో చర్చ జరుగుతున్న సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌పై మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను దేశ ప్రజలకు క్షమించబోరని అన్నారు. అడుగడుగున వివక్ష అంటరానితనాన్ని ఎదుర్కొని స్వశక్తితో ఉన్నత చదువులు చదివి ప్రపంచం విస్తుపోయేలా భారత ప్రజలకు అత్యున్నత రాజ్యాంగాన్ని అందించారని అన్నారు. ప్రజల స్వేచ్ఛ , స్వాతంత్ర్యాలకు కళ్లెం వేస్తూ, సమానత్వాన్ని నిరాకరించిన నాటి కాలంలోనే ప్రపంచ చరిత్రలను పరిశీలించి పీడిత జాతులకు దక్కాల్సిన గౌరవం కోసం నిరంతరం కృషి చే సిన మహోన్నతుడు అంబేద్కర్ అని అన్నారు. ప్రపం చంలోని అనేకమంది మేధావులు ఆయన్ని స్ఫూర్తిగా తీసు కొని అనేక జాతి వివక్ష వ్యతిరేక పోరాటాలు సమర్థవంతంగా నిర్వహించారని అన్నారు. అటువంటి వ్యక్తిని, ముఖ్యంగా రాజ్యాంగంపై చర్చ జరుగుతున్న సంద ర్భంగా పార్లమెంటు సాక్షిగా అవమానించిన హోంమంత్రి అమిత్ షాకు ఆ పార్లమెంట్‌లో ఉండే అర్హతే లేదని అన్నా రు. రాచరిక పోకడలకు తెరతీసి ఎన్నికల ద్వారా ప్రజా స్వామ్య బద్ధంగా పాలకులను ఎన్నుకునే మహోన్నత అవకా శాన్ని కల్పించిన డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్‌ని పార్లమెంటు సాక్షిగా అవహేళన చేసిన హోంమంత్రికి పార్లమెంట్లో ఉండే కనీస అర్హత లేదని అన్నారు. ఆయన్ని పార్లమెంట్ నుంచి బహిష్కరించి చట్టారీత్య చర్యలు తీసుకునేంతవరకు తమ పార్టీ పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసింహ, నాయ కులు మజ్జిగ, ఆంజనేయులు, విష్ణు, నరేష్, సింగోటం సీఐ టీయూ నాయకులు బాలకృష్ణ, నరసింహ, రాము, వీరేష్, ఎస్ఎఫ్ఐ నాయకులు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

అమిత్‌షా రాజీనామా చేయాలి : కేవీపీఎస్

నవతెలంగాణ - ధరూర్

హోం మంత్రి అమిత్ షా తక్షణమే పదవికి రాజీనామా చేయాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రెప్ప డిమాండ్ చేశారు. శుక్రవారం జోగులాంబ గద్వాల జిల్లాలోని ధరూరు మండల కేంద్రంలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని వైఎస్సార్ చౌరస్తాలో కేంద్ర మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ పై భారత రాజ్యాంగం పై అమిత్ షా అభ్యంతరకర వ్యాఖ్యలకు నిరసనగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ పై బీజేపీ వైఖరి చట్టసభల సాక్షిగా మరొకసారి బహిర్గతమైందని అన్నారు. డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ పేరు నిరంతరం స్మరించడం ఫ్యాషన్ ఎలా అవుతుందని ప్రశ్నించారు. అణగారిన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడి తన జీవితాన్ని త్యాగం చేసి న అంబేద్కర్ అని ఆయన సేవలను కొనియాడారు. కులవివక్ష , అంటరా నితనం, విద్య , ఉద్యోగ ,ఉపాధ్యాయ అవకాశాల్లో సమాన అవకాశాల కోసం పోరాడిన వ్యక్తి అంబేద్కర్ అన్నారు. ఆయన రచించిన రాజ్యాంగాన్ని మార్చే కుట్ర జరుగు తుందని, హోంమంత్రి



జోగులాంబ గద్వాలలో..

అమిత్ షా వెంటనే తన పదవికి రాజీనామా చేసి తన వ్యాఖ్యలను వెనక్కు తీసుకొని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేవీ పీఎస్ ధరూర్ మండల కార్యదర్శి ఉదయ్ , అలూరు గ్రామ కార్యదర్శి భీమన్న, సీఐటీయూ కార్మిక సంఘం సభ్యులు మోషే , వినయ్, నరసింహ , చిన్న , అంజి తదితరులు పాల్గొన్నారు.

అమిత్ షా ను సమర్థించడం సరికాదు..

నవతెలంగాణ - అలంపూర్

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా ను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సమర్థించడం సరికాదని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జీ. రాజు, ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెడ్డి పోగు ప్రేమదాసు అన్నారు. శుక్రవారం అలంపూర్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట సామాజిక ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగం 75వ వార్షికోత్సవం పై రాజ్యసభలో జరిగిన చర్చలో అమిత్ షా అంబేద్కర్ ను కించపరిచేలా చేసిన వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా ప్రజల మనోభావాలను అవమానించేలా ఉన్నాయని అన్నారు. ఆయన తన మనువాద సిద్ధాంతాన్ని బయటపెట్టారని, కేంద్ర హోంమంత్రిగా ఉండే అర్హత ఆయనకు లేదని, ఆయన చేసిన వ్యాఖ్యలు పార్లమెంటుతో పాటు దేశ వ్యాప్తంగా తీవ్ర ఆందోళనకు దారి తీసిందని , అలాంటి వ్యక్తిని ప్రధాని వెనుక వేసుకోరావడం సరికాదని విమర్శించారు. ఆయన పార్లమెంటు సభ్యత్వం రద్దుచేసి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగం పై భాజాపా చేస్తున్న దాడిని ప్రజలు తిప్పి కొట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండల అధ్యక్షుడు వెంకటస్వామి, రైతు సంఘం నాయకుడు నరసింహ, ఊట్కూరు మాజీ సర్పంచ్ అయ్య స్వామి, జగజీవన్, పుల్లన్న, జయన్న, శ్రీను, బాబు, మాలిక్ భాష, దావీదు, రవి, జకరయ్య, చిన్న రాయుడు తదితరులు పాల్గొన్నారు.



అలంపూర్‌లో..



ధరూర్‌లో..

ప్రజలకు అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలి : ఎస్పీ

• గ్రామాలలో విసిబుల్ పోలీసింగ్‌ను మరింత పెంచాలి • పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల / గట్టు

గ్రామాల లో విజిబుల్ పోలింగ్‌ను పెంచి మరింత నిఘా పెంచాలని ఎస్పీ టీ. శ్రీనివాస రావు పోలీస్ అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా శుక్రవారం గట్టు పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ తనిఖీ చేశారు. అందులో భాగంగా ఎస్పీ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరును, రికార్డ్సను పరిశీలించడంతో పాటు వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం జరిగిందని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న సిడి ఫైల్స్ ను, పెండింగ్ ట్రాయల్లో ఉన్న సిడి ఫైళ్లను, గ్రేవ్ కేసెస్ లలో ఉన్న సిడి ఫైళ్లను పరిశీలించారు. నిందితుల అరెస్ట్, రౌడీ షీటర్ల వివరాలు, కోర్ట్ లో పెండింగ్ కేసులు, వాటికి సంబంధించిన దర్యాప్తు వివరాలను, రోడ్డు ప్రమాదాల నివారణకు ,నేరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు ఎస్ఐని అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ లో నిర్వహిస్తున్న పలురకాల రికార్డులను , స్టేషన్ పరిసరాలను, మెన్ బ్యారక్ ను పరిశీలించి పలు సూచనలు చేశారు. సైబర్ నేరాలకు సంబంధించిన వివరాలు పరిశీలించి ఫ్రిజ్ అయిన అమౌంట్‌ను కోర్టు అనుమతీ ద్వారా బ్యాంకర్లతో మాట్లాడి బాధితులకు అందజేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ స్టేషన్ సిబ్బందితో మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు వచ్చే వారితో అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, సమస్యలతో పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులకు సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని వారిలో కలిగించాలన్నారు. నేరాల కట్టడి కొసం అధికారులు మరింత శ్రమించడంతో పాటు, నేరం జరిగిన వెంటనే స్టేషన్ అధికారులు వేగంగా స్పందించాలని, చట్టాలను అతిక్రమించి చర్యలకు పాల్పడే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగే ప్రతి విషయం ఎప్పటికప్పుడు పరిశీలించడంతో పాటు ముందస్తు సమాచార సేకరణ అవసరమని అన్నారు. బ్లూ కోల్ట్స్ సిబ్బంది డయాల్ 100 కాల్స్ కి వెంటనే స్పందించి వారు సంఘటన స్థలానికి త్వరగా చేరుకోవాలని సూచించారు. గ్రామాలలో బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ సిబ్బంది విసబుల్ పోలిసింగ్‌ను మరింత పెంచాలని సూచించారు. వీపీఓ లు తమకు కేటాయించిన గ్రామం లో పూర్తి నిఘా ఉంచాలని, గ్రామాలలో రౌడి షీటర్లు , సస్పెక్ట్ లను తరచు తనిఖీలు చేస్తూ ఉండాలనీ, గ్రామంలోకి ఎవరైన కొత్తవారు వస్తున్నారా, ఏ పనీ పై వస్తున్నారు.. ఏమైన నేరాలు జరిగేందుకు అవకాశం ఉందా వంటి విషయాలు ముందస్తుగా తెలుసుకోవాలని సూచించారు. ప్రజల సమస్యలు, ఫిర్యాదులు తెలుసుకొని సంబంధిత అధికారులతో మా



ట్లాడి పరిష్కరించాలన్నారు. గంజాయి, మత్తు పదార్థాల సరఫరా, విక్రయం, అక్రమ రవాణా, సేవించడం వంటి వాటిపై, అసాంఘిక కార్యక లాపాలపై నిరంతర నిఘా ఉంచాలన్నారు. సరి హద్దు గ్రామాలలో పీడీఎస్ , ఇసుక తదితర అక్రమ రవాణ పై నిఘా ఉంచి పట్టకోవాలని సిబ్బందికి సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు.స్టేషన్ ఆవరణలో పర్యావరణా న్ని సంరక్షించాలని ఆదేశించారు. అదే సమయంలో పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదుతో జిల్లా ఎస్పీ స్వయంగా పిటిషన్ ను స్వీకరించి కేసును త్వరగ ఛేదించడంపై ఎస్సై మల్లేష్‌కు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గద్వాల్ సీఐ టీ శ్రీను, ఎస్సై కేటీ మల్లేష్, సిబ్బంది పాల్గొన్నారు.

దృక్కోణం పుస్తకావిష్కరణ

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రముఖ కవి, విమర్శకులు, తెలుగు ఉపాధ్యాయులు నాయుడు జయన్న రాసిన దృక్కోణం పుస్తకావిష్కరణ పీజీ సెంటర్ గద్వాలలో జరిగింది. పీజీ సెంటర్ ప్రిన్సిపాల్ డాక్టర్ చవ్వా వెంకట్ రెడ్డి అధ్యక్షతన, రచయిత చిన్ననాటి స్నేహితుడు జాల గురుస్వామి చేతులమీదుగా ఆవిష్కరించారు. రచయిత మొదటి వ్యాస సంపుటిని తన ఆత్మీయ మిత్రుడు, తెలుగు భాషోపాధ్యాయుడు, గద్వాల సాహితి ప్రధాన కార్యదర్శి అనిమోని మహేందర్‌కి అంకితం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చవ్వా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి పుస్తక ఆవిష్కరణ కార్యక్రమాల వల్ల కళాశాల విద్యార్థులకు సాహిత్య అభిరుచి కలుగుతుందని, ఈ కార్యక్రమం ఇక్కడ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. పుస్తక సమీక్షకులు నాగేశ్వరరాచారి రచయిత, వ్యాస సంపుటిపై మాట్లాడుతూ ప్రముఖ రచయితల పుస్తకాలను అధ్యయనం చేసి విశ్లేషిస్తూ విమర్శనాత్మకంగా తన అభిప్రాయాన్ని వెలిబుచ్చిన విధానం ప్రశంసనీయమని, గద్వాల ప్రాంతానికి చెందిన వ్యాసాలను గూర్చి వివరణాత్మకంగా విశ్లేషించారని, రచయిత తన దృష్టి కోణంలో చూసినటువంటి విషయాలను పదునైన మాటలతో పాఠకులను ఆలోచింప చేసే విధంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఇలాంటి వ్యాసాలు వ్యాస వాంగ్మయం మీద ఆసక్తి ఉన్నవారు చదవడం వల్ల వారి యొక్క రచన శైలిని మెరుగుపరచుకోవడానికి ఒక దారి దొరుకుతుందని సూచించారు.ఈ కార్యక్రమంలో ఇక్బాల్,అనిమోని మహేందర్, పూదత్తు భాస్కర్, అవనిశ్రీ, టి. శ్రీనివాస్, డా. అంబటి భాను ప్రకాశ్, కళాశాల సీనియర్ అధ్యాపకులు బండరపల్లి అరవింద్, డా. మంగ శగిరి శ్రీనివాసులు, డా. గోపినాథ్ రాథోడ్, హరి నాగభూషణం,శంకర్ తదితరులు పాల్గొన్నారు.



రైస్ మిల్లర్లకు ఇచ్చిన టార్గెట్ పూర్తి చేయాలి

• అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ

నవ తెలంగాణ - జోగులంబ గద్వాల

రైస్ మిల్లర్లకు ఇచ్చిన ధాన్యాన్ని సకాలంలో అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ ఆదేశించారు. శుక్రవారం ఐ డి ఓ సి లోని అదనపు కలెక్టర్ ఛాంబర్ నందు రైస్ మిల్లర్ల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రబీ సీజన్ 2022-23 సంబంధించిన ధాన్యాన్ని వేలం దార్లకు కి అప్పగించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర నుండి ఫిలిప్పైన్స్ కు ఎగుమతి చేయబడే ధాన్యం ను వేలం వేసిన ధాన్యం నుండి 5% నూకతో బియ్యం ని సివిల్ సప్లై శాఖకు అందజేయాలని అన్నారు. ఖరీఫ్ - 2024-25 కు సంబంధించిన సీ ఎం ఆర్ ను డెలివరీ చేయాలి, ఖరీఫ్- 2024- 25కు మిల్లర్లు ఇచ్చిన బ్యాంకు గ్యారెంటీ గడువు పూర్తయినందున ఇప్పటికీ ఇవ్వనివారు త్వరగా అందజేయాలన్నారు. ఈ సమావేశంలో డీఎస్ఓ స్వామి కుమార్, జిల్లా మేనేజర్ విమల, మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు నగదు బహుమతి

నవతెలంగాణ - మల్దకల్

మండల కేంద్రంలోని స్వయంభు లక్ష్మీవెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం చేతిరాళ్ళ ఎత్తే పోటీలను బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బాసు హనుమంతు నాయుడు ప్రారంభించారు. ఈ పోటీలలో గెలుపొందిన వారు మొదటి బహుమతి బెక్కు మల్దకల్ 95 కేజీలు ,రెండో బహుమతి బోయ లోకేష్ 90 కేజీలు,మూడో బహుమతి ఉప్పరి శ్రీనివాసులు 80 కేజీలు,నాలుగో బహుమతి ఎరుకలి పరశురాములు 70 కేజీలు ఎత్తి విజేతలుగా నిలిచారు. నిర్వాహకులు విజేతలకు నగదు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో బాస్ హనుమంతు నాయుడు, ఎద్దులోని భాయ్ గంగన్న, సిద్ధి నరసింహులు, మాజీ ఎంపీటీసీ జయమ్మ నర్సింహులు,తిమ్మప్ప, నిర్వాహకులు చిన్న బుచ్చన్న,తిమ్మన్న,కట్టెల గోవర్ధన్,నరేష్, బీఆర్ఎస్ నాయకులు మద్దలబండ శేఖర్‌నాయుడు మోనేష్,తిరుమల్, అంగడి బసవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలను ప్రారంభించిన మాజీ వైస్‌ఎంపీపీ

నవతెలంగాణ - ధరూర్

మండలకేంద్రంలో ధరూర్ ప్రీమియర్ లీగ్ సందర్భంగా శుక్రవారం నాలుగవ రోజు మొదటి మ్యాచ్‌ను మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి క్రీడాకారులను పరిచయం చేసుకొని మ్యాచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ క్రీడలు మానసికోల్లాసాన్ని ఇస్తాయని, గెలుపు ఓటములు సహ జం అన్నారు. క్రీడాకారులు స్నేహ తత్వాని అలవ రచుకో వాలని సూచి ంచారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల క్రీడా కారులు , క్రీ డా భి మా నం లు తదితరులు పాల్గొ న్నారు.

గ్రామ పంచాయతీ కార్మికులకు ఇందిరమ్మ ఇల్లు/స్థలం మంజూరు చేయాలి

• జిల్లా ప్రధాన కార్యదర్శి చింతరేవుల కృష్ణ

ధరూర్ : గ్రామ పంచాయతీ కార్మికులకు రాష్ట్ర ప్రభు త్వం ఇందిరమ్మ ఇల్లు/స్థలం మంజూరు చేయాలనీ టీయూసీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతరేవుల కృష్ణ డిమాండ్ చేశారు. శుక్రవారం తహసీల్దార్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లా డుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆరు సంవత్సరం కాలంలో దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కార్మికులకు, ప్రజలకు , రేషన్ కార్డ్ లు. డబుల్ బెడ్రుంలు ఇస్తా మని ఇవ్వలేక పోయిందన్నారు. కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చి ఇందిరమ్మ ఇల్లు సర్వేలో అధికా రులు ఎలాంటి రాజకీయ నాయకుల ఒత్తిడికి లోను కాకుండ ఇల్లు లేని గ్రామంచాయతీ కార్మికులకు మొ దటి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక మంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి జిర్పుండ రంగన్న, హనుమంతు, సవరన్న , బతుకన్న , రంగమ్మ, మహేశ్వరి, ప్రకాష్, చిన్న లాల్ , ఆంజనేయులు, ఎలీషా, బాబు, 80మంది కార్మికులు పాల్గొన్నారు.

